


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు 14


# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## గిరిజన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలి

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గిరిజన కెనో స్ప్రింట్ నేషనల్ చాంపియన్‌సిప క్రీడాను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు,అందుకుగాను ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మంగళవారం హుస్సేన్‌సాగర్‌లోని బోట్స్ క్లబ్(సైయిలింగ్)వద్ద గిరిజన కెనో స్ప్రింట్ నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడను ట్రైకార్డ్ చైర్మన్ బెల్లయ్య నాయక్,ఖానాపూర్ ఏమ్మెల్యే పద్మ బొజ్జు,స్పెషల్ చీఫ్ సెక్రెటరి సభ్య సాచి ఘోష్,గురుకులాల సెక్రెటరి సీతాలక్ష్మి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతోకల్సి మంత్రి లాంఛనంగా ప్రారంభించి క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఈ క్రీడకు ఎంతో ప్రాధాన్యత ఉందని,తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరంలో ఈ క్రీడలు నిర్వహించడం పది రాష్ట్రాల పిల్లలు ఈ క్రీడల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.

మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ ప్రచారం వేగం

### ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బీజేపీ జోరును పెంచింది. పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికు మద్దతుగా బీజేపీ జాతీయ నాయకులు వరుసగా పాదయాత్రల్లో పాల్గొంటున్నారు. మంగళవారం ప్రచార మూడవ రోజు సందర్భంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీకృష్ణ నగర్, పరిసర బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో కలిసారు.పాదయాత్ర సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,

"పేరుకే జూబ్లీహిల్స్ అంటారు కానీ ఇక్కడి ప్రజల జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. పారే మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని అడిగినా, 'మమ్మల్ని పట్టించుకునే వాడు లేడు' అని బాధపడుతున్నారు" అని అన్నారు.వీధుల గుండా ప్రజలను కలిసిన ఈటల రాజేందర్, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు.పెన్షన్‌లు లేవు, ఇళ్లు లేవు, తాగునీరు లేదు" – ప్రజల ఆవేదనబస్తీల్లో ప్రజలు తమ కష్టాలను ఈటల రాజేందర్ ఎదుట వెల్లగక్కారు.కొంతమంది మహిళలు మాట్లాడుతూ"భర్త చనిపోయి ఐదేళ్లు అయినా పెన్షన్ రాలేదు",మరికొందరు వృద్ధులు –%"65 ఏళ్లు దాటినా పెన్షన్ రావడం లేదు" అని వాపోయారు.ఈటల రాజేందర్ ఈ ఫిర్యాదులను విని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా స్పందించారు."పెన్షన్ లేవు, ఇళు లేవు, మురికి కాల్వలు సరిగా లేవు, తాగే నీళ్లు కూడా సరిగ్గా రావడం లేదు. జూబ్లీహిల్స్ అంటే ప్రజలకు హైటెక్ ప్రాంతం అనే భావన ఉన్నా, ఇక్కడి బస్తీల్లో బాధలు మాత్రం వర్ణనాతీతం" అని అన్నారు.బీఆర్ఎస్ మోసం చేసింది, కాంగ్రెస్ కూడా అదే మార్గంలో నడుస్తోంది"ఈటల రాజేందర్ అన్నారు."ఆనాడు టీఆర్ఎస్ పార్టీ 'ఇస్తాం' అంటూ ప్రజలను మోసం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తోంది. ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదు. ప్రజలు ఇవి మర్చిపోవడం లేదు."టీఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టినట్లు, కాంగ్రెస్‌కీ అదే గతి వస్తుంది. 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్

మిగతా 2లో

# రాచకొండ జోన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు






హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ డీసీపీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ వారం రోజుల్లో రాచకొండలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం కాంపిటీషన్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి డయల్ -100, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, మరియు సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 21 నుండి ఈనెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.

మిగతా 2లో

# 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సృష్టించిన హైడ్రా వల్ల కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలో గల హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో సుమారు 100 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడినట్లు ఆమె తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం ప్లాట్లు చేసిన సమయంలో పార్కు కోసం కేటాయించిన 1. ఎకరా 27 గుంటల భూమిని బాధంటూ భూమి యజమానులు కోర్టుకు వెళ్లారు. అట్టి వివాదపై స్థానికులు హైదరాబాద్ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు పరిశీలించి మంగళవారం ఒక ఎకరా 27 గుంటల భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా పనితీరు పట్ల స్థానిక కార్పొరేటర్ హర్షంవ్యక్తం చేశారు. త్వరలో అట్టి స్థలంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పార్కును నిర్మించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా తేవడం వల్ల ప్రతిపక్ష నాయకులు చేసిన కుట్రలు కుతంత్రాలను బట్టబయలు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతున్నట్లు తెలిపారు. 100 కోట్ల రూపాయల విలువగల భూమిని స్వాధీనం చేసుకోవడం ఈ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్ కి గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య గౌడ్ ,కొండల్ రెడ్డి ,బాలాజీ, శ్రీనివాస్ గౌడ్ ,రామ్ చందర్ కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజం నివారణకు నూతన పరిశోధనలు

## -రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి

అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆటిజం గర్భం నుంచే మొదలవుతుందని దానిని ముందుగానే అడ్డుకోవాలని రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి తెలిపారు.అమీర్పేట్ ఆదిత్య పార్క్ హోటల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 4-5 దశాబ్దాలుగా ఆందోళనకరంగా పెరుగుతున్న ఆటిజం కేసుల నేపథ్యంలో, నివారణ, చికిత్సపై పరిశోధన ఫలితాలను ప్రజలకు త్వరగా అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.వృత్తిరీత్యా కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ చంద్రశేఖర్ తమ కూతురు ఆటిజంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తర్వాత ఈ రుగ్మతకు మూల కారణాలను అన్వేషించే దిశగా తన పరిశోధనలను ప్రారంభించి రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్ను స్థాపించారని చెప్పారు.తమ సంస్థ ఆటిస్టిక్ పిల్లల్లో గట్-బ్రెయిన్ యాక్సిస్ను పరిష్కరించే ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ థెరపీని అందిస్తున్న భారతదేశంలోనే మొట్టమొదటి సంస్థ అని తెలిపారు.రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ పరిశోధనల ఫలితంగా రెండు ప్రధాన ఆవిష్కరణలు జరిగాయని వివరించారు.మొదటిది ఆటిజం ఉన్న పిల్లలు,పెద్దలు,కీమోథెరపీ తీసుకున్న క్యాన్సర్ రోగుల్లో కూడా పేగు సంబంధిత సమస్యలకు చికిత్సగా గట్ మైక్రోబయోమ్ మార్పిడి కాగా,రెండోది గర్భధారణ సమయంలో,పర్యావరణ మార్పుల ద్వారా పుట్టుకకు ముందు ఆటిజం వంటి రుగ్మతలను నివారించడానికి ముందస్తు విధానంపై దృష్టి కేంద్రీకరించడమని తెలియజేశారు.ఇందులో భాగంగా ఆటిజం లేని తరాన్ని లక్ష్యంగా పెట్టుకుని,విషరహిత గర్భధారణకు వీలు కల్పించే స్మార్ట్ క్లాన్ ప్రోగ్రామ్ అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు డీటాక్స్ చికిత్స,సేంద్రీయ ఆహారం ప్రోత్సాహం వంటి



నివారణ పద్ధతులు,జననపూర్వక మందుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.ఆటిజంతో బాధపడుతున్న తన కుమారుడికి ఇక్కడ చికిత్స చేయించి ఫలితం చూసిన తర్వాత, ఈ సంస్థలో చేరిన డెంటిస్ట్ డాక్టర్ కళారమ్య మారేపల్లి కూడా ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆటిజం బాధితుల కోసం హైదరాబాద్లోని మణికొండలో రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఉచిత అసెస్మెంట్ క్యాంప్ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ క్యాంపు అక్టోబర్ 29 నుంచి నవంబర్ 15 వరకు శివపురి కాలనీ విజేత సూపర్ మార్కెట్ 3వ అంతస్తులో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ల కోసం 9100065552 నంబర్లో భవానిని సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో మాక్సీ ఫేషియల్ సర్జన్ డాక్టర్ చంద్ర శేఖర్ రావు, ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్లో బీజేపీ ప్రచారం వేగం



**మొదటి పేజి తరువాయి :**ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉంది %-% అవినీతి, అవ్యవస్థ, సమన్వయం లేకపోవడం, ఇదే వారి పరిస్థితి" అని విమర్శించారు.మంత్రులు ప్రజలను మరిచిపోయి డబ్బుల దోపిడీ లో మునిగిపోయారు"రాష్ట్ర మంత్రుల వైఖరిపై కూడా ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు."మంత్రుల మధ్య సమన్వయం లేదు. వాళ్లకు ప్రజల మీద శ్రద్ధ లేదు. డబ్బులు సంపాదించుకోవడానికే సమయం సరిపోతుంది తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఆసక్తి లేదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల కోసం అసెంబ్లీలో బీజేపీ గళమెత్తుతుంది""ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా ఎప్పుడూ బీజేపీనే గళమెత్తింది. టీఆర్ఎస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క సమస్య మీదైనా సీరియస్గా స్పందించలేదు. ఈసారి జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించి ప్రజల తరపున గళమెత్తే అవకాశమివ్వాలి" అని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.ప్రచారంలో ప్రజల ఉత్సాహం ఈటల రాజేందర్ పాదయాత్రకు స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీజేపీ జెండాలతో వీధులు మార్మోగాయి. ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా చెప్పి, మార్పు కోసం ఈసారి బీజేపీకి మద్దతు ఇస్తామని తెలిపారు.

# జగద్గురు దర్శనం..ఉప్పొంగిన భక్తజనం

## స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలువురు ప్రముఖులు



నల్లకుంట, మేజర్ న్యూస్: శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ధర్మ విజయ యాత్ర 2025 లో భాగంగా హైదరాబాద్ లోని నల్లకుంట శంకరమఠంకు విచ్చే సారు .ఈ సందర్భంగా శంకర మఠం ప్రాంగణంలో పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు, విశేష అభిషేకా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.అంతకు ముందు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పలువురు ప్రముఖులు,నగర మేయర్ విజయ లక్ష్మి,పలువురు ప్రముఖులు వేరు వేరుగా స్వామి వారిని దర్శించుకున్నారు, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పండ్లు, వస్త్రాలు సమర్పించారు.తమ సమస్యలను వినిపించి, స్వామి వారి ఆశ్వీరవదం తీసుకుని ఉప్పొంగిపోయారు.స్వామి వారు భక్తులకు పండ్లు , కొబ్బరి కాయలు ప్రసాదించారు . సాయంత్రం గురుత్రయ సంస్మరణ కార్యక్రమంలో భాగంగా జగద్గురు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యసానిధ్యంలో శతవధానశతధృతి శ్రీ గన్నవరం లలితాదిత్య శర్మ అష్టావధానం కార్యక్రమం జరిగింది.అనంతరం స్వామి శ్రీ చంద్ర మౌళీశ్వర అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం షేక్ పేట్ డివిజన్ పోలింగ్ కేంద్రం మహాత్మా గాంధీ నగర్ లో బిజెపి పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , షేక్ పేట్ డివిజన్ పోలింగ్ కేంద్రం - 32 బీజేపీ అధ్యక్షులు సాయి కుమార్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు ,షేక్ పేట్ డివిజన్ 32వ పోలింగ్ కేంద్రం బీజేపీ నాయకులు కిరణ్ ,అశోక్ , నాగరాజు , యాదయ్య ఇతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**మొదటి పేజి తరువాయి :** గిరిజన యువత సాధికారతకు,వారి సాంప్రదాయ క్రీడా వారసత్వ పరిరక్షణకు రాష్ట్రం పూర్తిగా కట్టుబడి ఉందని,భగవాన్ బిర్సా ముండా ఆత్మస్ఫూర్తితో గిరిజన సమాజం ధైర్యం,ఐక్యత,సాంస్కృతిక ఔన్నత్యంను ప్రతిబింబించే వేదికగా ఈ క్రీడా ఉత్సవం నిలుస్తుందన్నారు. ఈ తరహా క్రీడలద్వారా గిరిజన ప్రాంతాలనుంచి క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి జాతీయ స్థాయిలో ప్రోత్సాహన్ని అందిస్తూ,నీటి క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఈనెల 28నుంచి 30వ తేదివరకు మూడు రోజుల పాటు హైదరాబాద్లోని హుస్సేన్సాగర్లో నిర్వహించనున్నామన్నారు. ఈ జాతీయ స్థాయి క్రీడా మహోత్సవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని,జన జాతీయ గౌరవ వర్ష్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సముజ్వాల,అదనపు సంచాలకులు సర్వేశ్వర్రెడ్డి,డి.డి. సత్యనారాయణ,జిల్లా సంక్షేమ అధికారి కోటాజీ,జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్,మాజీ ఏమ్మెల్సీ రాములు నాయక్,ఏమ్మెల్యే అత్రం సక్కు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ జోన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**మొదటి పేజి తరువాయి :** అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతకుముందు అమరులైన పోలీసులకు నివాళులర్పించారు.నాగోల్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరులకు నివాళులు హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసు అమరవీరుల దినోత్సవాల్లో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఆర్ కృష్ణయ్య నగర్ లో ఫ్లాగ్ డే, డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్ బై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, దశరథ, ఏఎస్ఐ వేణుగోపాల్, ఆర్కే నగర్ ఎక్స్ కౌన్సిలర్ మల్లేపాక మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలక్‌నుమాలోని బసేరా ఫంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని సోమ వారం ఫలక్ నుమాలోని బసేరా ఫంక్షన్ హాల్‌లో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 504 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించారు. ఈ రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్తులకు, మహ బూబ్‌నగర్ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కు, షాద్ నగర్ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌కు అందజేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధంగా రక్తదానం చేసిన దాతలకు డి.సి.పి. ప్రత్యేకంగా పోలీస్ శాఖ తరపున ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## నాగోల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు అమరవీరులకు నివాళులు





హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసు అమరవీరుల దినోత్సవాల్లో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఆర్ కృష్ణయ్య నగర్ లో ఫ్లాగ్ డే, డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్ బై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, దశరథ, ఏఎస్ఐ వేణుగోపాల్, ఆర్కే నగర్ ఎక్స్ కౌన్సిలర్ మల్లేపాక మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితం, బంధాలు, విలువలను తెలిపే కథలు రాసిన 'పెద్దూరి'!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :కవిగా, వ్యాఖ్యాన కళాప్రవీణుడుగా కీర్తిం పబడిన పెద్దూరి వెంకటదాసు 2007లోనే లేడీ కండక్టర్–కథాసంపుటి వెలువరించడమే గాక తాజాగా 108పేజీల్లో 15కథలతో 'ప్రేమ చిగురించిన శుభవేళ'కథల పుస్తకాన్ని వెలువరించడం విశేషం! పెద్దూరి వ్యక్తిత్వం చిరునవ్వు, పలుకరించడంలో ఆత్మీయత, అందరికి శుభాలు జరగాలనే తేనె మనసు ఆయనది. ఇదే సంకల్పం తాను రాసిన కథల్లో కన్పించడం విశేషం.కవిత్వంలో చేయితిరిగిన ఈ రచయిత కథనంలో కవితాత్మకత, కథాసంభాషణల్లో కవిత్వపు శోభ కనువిందుచేస్తుంది.అదేవిధంగా ప్రతికథలో వూహించని మలుపుట్విస్టు ఈ కథల ప్రత్యేకత!. ఉద్యోగం, అమ్మ, నాన్న,పిల్లలు ..ఇలా ఏ పాత్ర అయినా ఆదర్శంగా ఉండేలా సందేశాత్మకంగా ప్రతి కథ సాగుతుంది.పిల్లల్ని కన్నప్రేమ . పెంచిన ప్రేమ రెండూ సమానమేనని'కడుపుతీపి'కథ చెబుతుంది. పోలీసు బందోబస్తు –కథలో పోలీసు వ్యవస్థలో పండుగ వేళలో కూడా పనిభాద్యత ఎలా ఉంటుందో ఈ కథ తెలిపింది.యూ ఆర్ గ్రేట్ తాతయ్యలో వృద్ధాప్యంలో కుటుంబసభ్యుల తీరు ఎలా ఉంటుందో తెలిపింది. మనుమడి ప్రేమలో తాతయ్య జీవితాన్ని త్యాగం చేసిన తీరు చిన్న కథలో చూపారు రచయిత.టీచర్ 'బదిలీ'ని ఆర్ద్రంగా చూపారు రచయిత.మిస్డ్ కాల్ కథ వెరైటీగా ఉంది. ప్రేమించిన యువత దూరమైనా... ప్రేమ దూరం కాదనే సత్యం, కథ చివరిలో ట్విస్టు బావుంది.ప్రేమ ఎంత మధురం కథలో అమెరికాకు వెళ్ళిన వారు కుటుంబసంబంధాల్లో చూపే శ్రద్ధను ,రాజకీయాలను తెలిపేలా రచయిత కథ రాసారు.ప్రేమ చిగురించిన శుభవేళ–కథలో పోలీసు ఉద్యోగంలో కష్టాలను, దాంపత్య జీవితంలో వచ్చే అలజడులు వివరించాడు రచయిత. ప్రేమలు లేని బంధంలో ఓ సంఘటన వల్ల భార్యలో దాచుకున్న ప్రేమ ఎలా బైటపడిందో గొప్పగా చెప్పిన కథ ఇది. విశ్రాంత పోలీసు అధికారిగా తన అనుభవాలను చూసిన ఎన్నో జీవితాలను రచయిత 'పెద్దూరి' మంచి కథలుగా మలిచాడు.చుట్టూ ఉన్న జీవితాల్లో ఉన్న విభిన్నత, సందిగ్ధతల మధ్య అంతర్గతంగా ఉండే మానవీయత, బంధాలపై ప్రేమను ఈ కథలు తెలుపుతున్నాయి. మన యాంత్రిక జీవితాల్లో వున్న వెలుగును ఈ కథల్లో రచయిత పట్టుకుని చూపి జీవిత విలువల్ని సందేశంగా రాసారు .రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారికి ఈ పుస్తకాన్ని పెద్దూరి వెంకటదాసు అంకితమివ్వడం గొప్పగా ఉంది.

# భారత ఎలక్ట్రానిక్ రంగం వేగవంతమైన అభివృద్ధి దిశగా

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశం గత కొన్నేళ్లుగా ఎలక్ట్రానిక్ రంగంలో కొత్త శకాన్ని ఆరంభించింది. విధాన పరమైన సంస్కరణలతో పాటు ఉత్పత్తి స్థాయిలో వేగవంతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని భారత అర్ధచాలక మరియు ఎలక్ట్రానిక్ సమాఖ్య (ఐఈఎస్ఏ) మరియు సెమీ ఇండియా అధ్యక్షుడు అశోక్ చందక్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, "భారతదేశపు ఎలక్ట్రానిక్ విలువ–చేరిక ఇప్పుడు విధానం నుండి ఉత్పత్తి దశ వరకు వేగంగా పురోగమిస్తోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో మలుపు తిప్పే పరిణామంగా నిలుస్తోంది," అన్నారు.అర్ధచాలక రంగంలో ఇప్పటికే అనేక ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయని, వాటిలో ఐఈఎస్ఏ సభ్య సంస్థల ప్రాజెక్టులు మొదటి ఆమోదాలు పొందాయని ఆయన వివరించారు. "భాగాల తయారీ ప్రోత్సాహ పథకం (ఈసిఎంఎస్) ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఈ పథకం కింద దేశీయ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల విదేశీ దిగుమతులపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతోంది. అదే సమయంలో దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతున్నాయి," అని చందక్ చెప్పారు.భారతదేశం గతంలో ప్రధానంగా విదేశీ కంపెనీలపై ఆధారపడినప్పటికీ, ఇప్పుడు స్వదేశీ తయారీ రంగం బలపడుతోందని ఆయన అన్నారు. "భారత ప్రభుత్వం తీసుకుంటున్న ప్రోత్సాహక విధానాలు, సబ్సిడీలు, పన్ను రాయితీలు ఈ రంగాన్ని మరింత దృఢంగా నిలబెట్టనున్నాయి. సెమీకండక్టర్ ప్రాజెక్టుల అభివృద్ధి ద్వారా దేశం భవిష్యత్తులో గ్లోబల్ ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రంగా ఎదగనుంది," అని ఆయన తెలిపారు. అదేవిధంగా, భారతదేశంలోని యువ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు ఈ రంగంలో విశేషమైన పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. "భవిష్యత్తు ఎలక్ట్రానిక్స్ అంటే కేవలం ఉత్పత్తి మాత్రమే కాదు ఆవిష్కరణ, నైపుణ్యం, మరియు స్వీయ ఆధారితత కూడా. ఈ దిశగా భారతదేశం బలంగా ముందుకు సాగుతోంది," అని చందక్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, చిప్ ప్రాసెసింగ్, సర్క్యూట్ అసెంబ్లీ వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ఆయన చెప్పారు. "భారతదేశం కేవలం మార్కెట్‌గా కాకుండా, తయారీ కేంద్రంగా ఎదగడం ఇది ఒక విప్లవాత్మక మార్పు. ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో భారతదేశం తన స్థానాన్ని మరింత బలపరచుకుంటోంది," అని అశోక్ చందక్ అన్నారు. మొత్తంగా, భారతదేశం స్వీయ ఆధారిత ఎలక్ట్రానిక్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్నదని, ఇది దేశ ఆర్థికాభివృద్ధికి, ఉపాధి సృష్టికి, మరియు గ్లోబల్ పోటీతత్వానికి కొత్త బలం ఇవ్వనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

IESA™ INDIA ELECTRONICS & SEMICONDUCTOR ASSOCIATION
Taking India to ESDM Leadership

# స్థిరత్వం- వృద్ధి మధ్య సమతుల్యత

## ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్ల వ్యూహాన్ని వివరిస్తున్న దేవీప్రసాద్ నాయర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఫ్లెక్సీ–క్యాప్ మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడిదారులకు పెద్ద, మధ్య తరహా మరియు చిన్న కంపెనీల షేర్లలో పెట్టుబడి చేసే సౌలభ్యాన్ని కల్పిస్తాయి. ఇవి మార్కెట్ పరిస్థితులకు అను గుణంగా పెట్టుబడి కేటాయిం పులను సర్దుబాటు చేసే వెసు లుబాటును ఇస్తాయి. హెలియోస్ క్యాపిటల్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా లిమిటెడ్‌లో మ్యూచువల్ ఫండ్ %ూమీూ ,ూ×ఖీ% విభాగాల హెడ్ అయిన దేవీప్రసాద్ నాయర్ మాట్లాడుతూ "ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లు ఎస్ఈబీఐ మార్గదర్శకాలతో అనుసంధానంగా ఉండి మార్కెట్ మార్పుల మధ్య పెట్టుబడిదారులకు స్థిరమైన వృద్ధిని అందించగలవు, అని వివరించారు. ఎస్ఈబీఐ ఫ్లెక్సీ–క్యాప్ కేటగిరీని ప్రవేశపెట్టిన కారణం ఏమిటంటే, అనేక మల్టీ–క్యాప్ ఫండ్లు ప్రధానంగా పెద్ద కంపెనీల షేర్లలో అధికంగా పెట్టుబడి పెడుతుండటంతో డైవర్సిఫికేషన్ యొక్క అసలు ప్రయోజనం తోల్పడుతుందని అని నయన్ తెలిపారు.ఎస్ఈబీఐ మార్గదర్శకాల ప్రకారం మల్టీ–క్యాప్ ఫండ్లు కనీసం 25% చొప్పున లార్జ్–మిడ్–స్మాల్–క్యాప్ షేర్లలో పెట్టుబడి చేయాలి అదే సమయంలో మేనేజర్లకు స్వేచ్ఛనిచ్చేందుకు ఫ్లెక్సీ–క్యాప్ కేటగిరీని రూపొందించి కనీసం 65% పెట్టుబడిని ఈక్విటీల్లో ఉంచాలని నిర్దేశించింది అని ఆయన వివరించారు.ఈ విధానం పెట్టుబడిదారులకు పారదర్శకతను ఫండ్ల మధ్య సరితూగే పోలికను అందిస్తుంది. నాయర్ పేర్కొన్నట్లుగా, చాలా ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లు ఇప్పటికీ తమ పోర్ట్‌ఫోలియోలో 70% కంటే ఎక్కువ లార్జ్–క్యాప్ షేర్లలో పెట్టుబడి పెట్టి, లార్జ్–క్యాప్ ఫండ్ల మాదిరిగానే వ్యవహ రిస్తున్నాయి."నిజమైన ఫ్లెక్సీ–క్యాప్ ఇన్వెస్టింగ్ అంటే, మధ్యతరహా, చిన్నతరహా షేర్లలో కూడా అర్థవంతమైన పెట్టుబడులు చేయడం అని ఆయన అన్నారు.ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లలో రీబ్యాలెన్సింగ్ స్థిరమైన కాలవ్యవధిపై కాకుండా మార్కెట్ పరిణామాలపై ఆధారపడి జరుగుతుంది.2024 ప్రారంభంలో మిడ్–క్యాప్ షేర్ల విలువలు అధికంగా ఉన్నప్పుడు హెలియోస్ మ్యూచువల్ ఫండ్ వాటిలో పెట్టుబడిని తగ్గించి లార్జ్–క్యాప్ వాటాను పెంచింది. తరువాత మార్కెట్ పరిస్థితులు మారినప్పుడు పెద్ద కంపెనీలలోని వాటాను తగ్గించి, ఆకర్షణీయమైన ఇతర విభాగాల వైపు దృష్టి సారించింది. డైనమిక్ రీబ్యాలెన్సింగ్ విధానం ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్ల అసలు ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తుంది స్థిరత్వం, వృద్ధి సామర్థ్యాన్ని సమతుల్యం చేయడం," అని నాయర్ అన్నారు.ఆయన హెచ్చరిస్తూ లార్జ్–క్యాప్ షేర్లలో అధిక కేంద్రీకరణ ఫండ్‌కు ఆల్ఫా (అధిక లాభం) సాధించే అవకాశాలను తగ్గిస్తుందని పేర్కొన్నారు. "ఇలా చేస్తే, పెట్టుబడిదారులు తమ ప్రస్తుత లార్జ్–క్యాప్ పెట్టుబడులను పునరావృతం చేసే ప్రమాదం ఉంది, అలాగే మిడ్, స్మాల్–క్యాప్ విభాగాల వృద్ధి అవకాశాలను కోల్పోతారు అని ఆయన అన్నారు."ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్ల బలం మొత్తం మార్కెట్ విస్తృతిని వినియోగించుకోవడంలో పరిశోధన ఆధారిత క్రమబద్ధమైన నిర్ణయాలతో మార్పులు చేయడంలో ఉంది," అని నాయర్ తెలిపారు.ఎస్ఈబీఐ మార్గదర్శకాలు ఫండ్ కేటగిరీల మధ్య స్పష్టతను తీసుకురావడమే కాకుండా పెట్టుబడిదారులు అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా మార్గనిర్దేశం చేస్తాయని ఆయన చేర్చారు.ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లలో పెట్టుబడి చేయదలచిన వారు, ఆ ఫండ్ యొక్క అలోకేషన్ వ్యూహం, రీబ్యాలెన్సింగ్ విధానం గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి. అలా చేస్తేనే వారు మార్కెట్ చక్రాల అంతటా స్థిరమైన, సమతుల్య వృద్ధిని సాధించగలరు.

**IN THE COURT OF THE HONBLE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 4388 OF 2025

Between:

1.Ms. Lourdes Rodrigues, D/o Xavier Rodrigues, Age 67 yrs, Occ: Household, R/o # 5-9-936, Gunfoundry, Abids, Hyderabad. 2.Ms. Caron Xavier Caeiro, D/o Clyde Caeiro, Age26 yrs, Occ: Employee, R/o # 6/3, Caeiros Ward, VTC, Velim, South Goa. 3.Ms. Colleen Flavia Caeiro, D/o Clyde Caeiro, Age 21 yrs, Occ: Student, R/o # 6/3, Caeiros Ward, VTC, Velim, South Goa. ...Plaintiffs

AND

The Tahsildhar [MRO], Nampally Mandal, Hyderabad.
All others Concerned. ...Defendants

To:-
All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGAL-HEIRS OF THE DECEASED LATE XAVIER RODRIGUES AND MARY RODRIGUES,vide O.S. No. 4388 of 2025, on the file of The III Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 25-11-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/- **THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR,** ADVOCATES
# 5-9-314/1, First Floor, St. Joseph Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

**IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE-CUM- ADDL. CHIEF JUDICIAL MAGISTRATE : AT MALKAJGIRI.**

O.S. No. 305 OF 2025

Between :

Sri. Madireddy Venkateswara Rao, S/o. Late M. Narayana Rao, Aged : 64 Years, Occ. : Retired Govt. Employee, R/o. Flat No. 10, 1st Floor, I.T. Heights,Gachibowli, K.V. Ranga Reddy District. ... PLAINTIFF

A N D

Maddireddy Satyanaryana Rao & Others ... DEFENDANTS

To
ALL CONCERNED

General Public is hereby informed that the above named Plaintiff filed above Suit for Declare the plaintiff is absolute owner of the suit schedule property as per the Will Deed executed by Deceased Smt. Madireddy Subba Lakshmi, dated : 18-08-2021. The above SUIT is posted for objections if any to 13-11-2025 in obedience to the directions, the present court notice is being published to enable the objections if any, to file the objections if any by the said date either in person or through a counsel.

// BY ORDER OF THE COURT//

Sd/-
**SIDDANI SRI VENKATESH M. SRINIVAS,** Advocates
Flat No. 206, Sharada Apart-II, Naveen Nagar, Banjara Hills, Road No. 1, Hyd - 500 034.
Cell : 9848029919

# ఐక్య కార్యాచరణ ఉద్యమాలు అవసరం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిసిలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బి సి, ఎంబిసి,డి ఎన్ టి సంఘాలు ఐక్య కార్యాచరణ తో ఉద్యమాన్ని ఉధృతం చెయ్యాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.మంగళవారం బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్ లో ఎం బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆరెకటిక పోరాట సమితి, అఖిల భారత విశ్వకర్మ పరిషత్, విశ్వకర్మ హక్కుల సాధన సమితి,డినోటిఫయిడ్ట్రైబస్(డి ఎన్ టి), తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, వంశరాజ్, రజక, తెలంగాణ మాదిగ దండోరా,బహుజన ముక్తి పార్టీ, నాయి బ్రాహ్మణ సంఘం,కార్మిక హక్కుల పోరాట సమితి, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సామాజిక తెలంగాణ పార్టీ నేతలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. దశబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గుర్రై, రిజర్వేషన్ ఫలితాలు అందుకోలేని స్థితిలో మైనారిటీ వెనకబడిన కులాలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం అమలు చెయ్యాలని చూస్తున్న 42శాతం రిజర్వేషన్లలో ఎంబిసిల జనాభా నిష్పతి ప్రకారం మేమెంతో-మాకంత వాటా కేటాయించాలని, ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బి సి రిజర్వేషన్ ల లో పార్టీ పరంగా ఎం బి సి ల కు ఎంత శాతం కేటాయిస్తారో స్పష్టం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎం బి సి నేతలు కోరారు. బి సి లలో కొన్ని కులాలు(నాలుగు/ఐదు) మాత్రమే రిజర్వేషన్ ఫలితాలు అందుకుని కొంత మెరుగైన స్థితి లో ఉన్నాయని తెలిపారు. అత్యధిక జనాభా కలిగిన, అత్యల్ప కులాల మైన ఎంబిసి లు ఆర్థిక,సామాజిక రాజకీయ రంగాలలో అణిచివేతకు, నిర్లక్ష్యానికి, నిరాదరణ కు గురవుతున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్ ల అంశాన్ని తొమ్మిదివ షెడ్యూల్ లో చేర్చి చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మోహన్ బైరాగి,చింతాస్వామి, మన్నారం నాగరాజు,వేణుగోపాల్,సత్తార్, జావీద్, ప్రఫుల్ రామ్ రెడ్డి వీరాచారి, వేణుగోపాల్ చారీ, సోమాచారి, వెంకటాచారి,ప్రభాకర్ , సత్తార్ బాయ్ వీరాచారి గురు చరణ్ రామదాస్ శ్రీనివాస్ ప్రభాకర్, మన్నారం నాగరాజు ప్రఫుల సుమిత్ర సోమయ్య చారి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# 30న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

చందానగర్,మేజర్ న్యూస్ : 30న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలనీ జిల్లా కార్యదర్శి బాయికాడి.శంకర్ మాట్లాడుతూ పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ %ఽ% స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బాయికాడి.శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజురీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 2 ఏండ్లు కావొస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన 8వేల కోట్ల రూపాయల పైగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యం ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరించిన దుస్థితి నెలకొంది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కట్టమని ఒత్తిడి చేయకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు.ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల




రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు.నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దఫా దఫాలుగా విడుదల చేస్తాం ముందుగా 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 30న జరిగే విద్యా సంస్థల బంద్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కాళాశాల యాజమాన్యం ఈ బంద్ కు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అరుణ్, జిల్లా నాయకులు వేణు కాళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కూకట్ పల్లి నారాయణ టెక్నో స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ బ్రాంచ్ నారాయణ ఈ-టెక్నో స్కూల్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో చదివిన పాఠ్యాంశాలు, ప్రాజెక్ట్ పనులు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మోడల్స్ వివిధ సృజనాత్మక ప్రదర్శనలను ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తదితర విషయాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి, తమ అభ్యాస ప్రగతిని తల్లిదండ్రులకు వివరించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఏజీఎం వేణుగోపాల్, ప్రిన్సిపాల్ శ్వేత , కోఆర్డినేటర్ సల్మా , కూకట్‌పల్లి జోన్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాస ప్రగతిని ప్రత్యక్షంగా గమనించే అవకాశాన్ని ఇది కల్పిస్తుంది అని పేర్కొన్నారు. ఈ వేడుకలో టీచర్లు సృజనాత్మకంగా అలంకరణలు చేయడం, విద్యార్థులు రంగులరంగుల ప్రదర్శనలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కళా విపంచి పురస్కారాలు ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ కు చెందిన కళా విపంచి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, రంగస్థల కళాకారుడు బొప్పన నరసింహారావు జన్మదిన సందర్భంగా పురస్కారాలు ప్రదానం చేసింది. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య కు సాహితీ పురస్కారాన్ని, జమలాపురం రాధాకృష్ణ రావు, జి.మల్లికార్జున్ రావు కు ఆత్మీయ పురస్కారాలను అందించింది. సోమవారం గుంటూరులోని కంచి కామకోటి పీఠం ప్రాంగణంలో ఉన్న పద్మావతి కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక రంగానికి సంబంధించిన కళాకారుల జీవన చిత్రాలు రూపొందించి భద్రపరచాలని, అవి భావితరానికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. తెలుగు నాటక సమగ్ర చరిత్ర రచించవలసి ఉందని పేర్కొన్నారు. కళపత్రిక సంపాదకుడు డాక్టర్ మహమ్మద్ రఫీ, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు,పలువురు నాటక రంగ ప్రముఖులు పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు ఉషోదయ సంస్థ వారు ప్రదర్శించిన గారడి నాటిక దేశభక్తి ఇతివృత్తంగా సాగింది.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి

## నవంబర్ 2 బీఆర్ఎస్ పార్టీలో చేరిక



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి బీఆర్ఎస్ పార్టీలో బేషరతుగా చేరేందుకు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ, ఆదివారం ఉదయం 11.00 గంటలకు, భారీ ఎత్తున తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరతానని ఆమె తెలిపారు. “పార్టీని బలోపేతం చేయడం, ప్రజలకు మరింత సేవ చేయడం తన ముఖ్య లక్ష్యం” అని పేర్కొన్నారు. అంతేకాకుండా శేరిలింగంపల్లిలో ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొన్న, ఇతర పార్టీలలో చేరిన ఉద్యమకారులు తిరిగి బీఆర్ఎస్ గూటికి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ను ఎగురవేయడమే తమ లక్ష్యమని అన్నారు. కేటీఆర్ ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు బోబ్బా విజయ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుబేర దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శ్రీనివాస నగర్ శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కుబేర దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జీర్ణోద్ధరణ పూర్వక మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకంలో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం వేద పండితుల నేతృత్వంలో సీతారామచంద్రస్వామి అభిషేకం, కుబేర దక్షిణామూర్తి, పరివారమైన గణపతి, శివలింగ, స్కంధమాత, నందీశ్వర, నవగ్రహ దేవతల మూలమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన చేశారు. మూలమంత్ర హోమం, ధాన్యాధివాసం, యాగశాల, పూర్ణాహుతి, గంధ, పుష్ప, అధివాసము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బులుసు శివశంకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 31 వ తేదీన జీర్ణోద్ధరణ పూర్వక మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకం నిర్వహించి అదే రోజు మధ్యాహనం 2.30 గంటల నుంచి భక్తులకు స్వామివారి సర్వదర్శనం అందుబాటులోకి తేనున్నట్లు ఆలయ ఈ.ఓ. రాజేష్ కుమార్, కమటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు, భక్తులు ఆలయ పునర్నిర్మాణం, మహా సంప్రోక్షణ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ప్రభుత్వ నిబంధనలకు

# విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయబడును..

**▶▶ అవినీతి అక్రమాలు మా సొంతం అంటున్న సబ్ రిజిస్టర్ సందీప్ ▶▶ ఆలస్యంగా వెలుగులోకి అవినీతి అక్రమాల కహానీ**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పలు శాఖల్లో అంతు లేని అవినీతి అక్రమాలు, జరుగుతున్నాయి. ముఖ్యంగా మున్సిపల్, రెవెన్యూ , స్టాంప్స్ ఐ.జి.. లో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి అందుకు ప్రధాన కారణం భూముల ధరలు ఆకాశాన్ని తాకడం... రాష్ట్ర ప్రభుత్వం ప్రజ అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ,పట్టణాల్లో రోడ్లు, రియల్ ఎస్టేట్ భవన నిర్మాణాలకు సంబంధించి.. చట్టాలను, పలు జి.ఓ.లను ప్రభుత్వం తీసుకొస్తుంది... కొందరు ప్రభుత్వ అధికారులు ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తున్నారు. ఓపెన్ ప్లాట్స్ (ఖాళీ స్థలాలకు) సంబంధించి కమిషనర్ ఆఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ , స్టాంప్స్ (స్టాంప్స్ అండ్ ఐ.జి.) మెమో నెంబర్ జి.2/ 257/ 2019, 26/08/2020 తేదీన నాటి కమిషనర్ టి.చిరంజీవులు రాష్ట్ర వ్యాప్తంగా సర్క్యులర్ జారీ చేశారు.

సర్క్యులర్ యొక్క సారాంశం అనధికారిక లే ఔట్, ఇంటి నెంబర్ లేని , వాటిని , గ్రామ పంచాయతీ లే ఔట్ లను 26/08/ 2020 తేదీ నుండి ఏలాంటి రిజిస్ట్రేషన్స్ చేయకూడదని నిబంధన ఉన్నది. ఉప్పల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ప్రభుత్వ నియమ, నిబంధనలను తుంగలో తొక్కి సర్వే నెంబర్ 168/బి./ఏ, లో సుమారుగా 7 ఓపెన్ ప్లాట్లను సైబర్ , హైటెక్ తరహాలో రిజిస్ట్రేషన్ చేశారు... పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ ( గృహ నిర్మాణ అనుమతులకు (టి.జి.బి.పాస్) నుండి దరఖాస్తు చేసుకున్నారు.

ఓపెన్ ప్లాట్ యజమానికి ... తాత్కాలిక అప్రూవల్ నెంబర్ వచ్చింది. దీనిని ఆసరాగా చేసుకుని ప్లాట్ యజమాని , ఉప్పల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కట్ చేస్తే టి.జి.బి.పాస్ యాక్ట్ ప్రకారం మున్సిపల్ కమిషనర్ గృహ నిర్మాణ అనుమతులను రద్దు చేశారు. కారణం అనధికారిక లేఔట్

ఈ రిజిస్ట్రేషన్ అంతా ఓ పద్ధతి ప్రకారం జరిగింది. ప్రభుత్వ నియమ, నిబంధనలు ఉల్లంఘించి ఏదేచ్ఛగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు సదరు సబ్ రిజిస్టర్ సందీప్.. ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఏ.సి.బి. దాడులు జరుగుతూనే ఉన్నాయి... ఎక్కడో ఒక చోట అవినీతి అధికారులు ఏ.సి.బి.కి పట్టుబడుతూనే ఉన్నారు. అయినా,ఐ డోంట్ కేర్ అంటూ నా పై ఎవరు ఫిర్యాదు చేస్తారు...? నా అవినీతిని ఎవరు వెలికి తీస్తారు అనే ధీమా వ్యక్తం చేస్తున్నాడు.

సబ్ రిజిస్టర్ ఈ అక్రమ రిజిస్ట్రేషన్స్ లో సూత్ర దారులు ఎవరు, పాత్ర దారులు ఎవరు...! ఈ సబ్ రిజిస్టర్ సందీప్ కీసర సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో భారీ కుంభకోణానికి తెర లేపాడు....నకిలీ ఎల్.ఆర్.ఎస్..తో ఏకంగా సుమారుగా 30 .. ఓపెన్ ప్లాట్స్‌ను, రిజిస్ట్రేషన్స్ చేసాడు... ఈ అధికారి పాల్పడిన అవినీతికి ఏ.సి.బి... క్రిమినల్ కేసు కూడా సరిపోదు సి.బి.ఐ.. దర్యాప్తు చేస్తే భారీ భూ కుంభకోణం బయటపడే అవకాశం ఉన్నది.. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సబ్ రిజిస్టర్ కహానీ మరో కథనంతో మీ ముందుకు..

# శ్రీ గురునానక్ దేవ్‌జీ మహరాజ్ జయంతి వేడుకల పోస్టర్

### ఆవిష్కరించిన హైదరాబాద్-సికింద్రాబాద్ గురుద్వారాల ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీ గురునానక్ దేవ్‌జీ మహరాజ్ 556వ జయంతి వేడుకలను నవంబరు,1వ తేదినుంచి 5వ తేదివరకు అఫ్జల్‌గంజ్ ఆశోక్‌నగర్‌లోని గురుద్వారా శ్రీగురుసింగ్ సభ,సికింద్రాబాద్‌లోని గురుద్వారా సాహెబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఏత్తున నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేపడు తున్నట్లు గురునానక్ దేవ్‌జీ ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు సత్విందర్ సింగ్ బగ్గా,జి.ఎస్.ఎస్. అధ్యక్షులు ఎస్. బల్‌దేవ్ సింగ్ బగ్గా,ఉపాధ్యక్షులు జస్‌పాల్ సింగ్ తుతేజా, ప్రధాన కార్యదర్శులు జగ్‌మోహన్ సింగ్,జోగిందర్ సింగ్ ముద్రాల్, కార్యదర్శి హర్పీత్‌సింగ్ గులాతిలు పేర్కొన్నారు. సోమవారం అఫ్జల్‌గంజ్ ఆశోక్‌నగర్‌లోని గురుద్వారా శ్రీ గురుసింగ్ సభ గురుద్వారాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రత్యేకంగా శ్రీగురునానక్ జయంతి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గురునానక్ జయంతి వేడుకలను నవంబరు,1వ తేదినుంచి 5వ తేదివరకు జంట నగరంలోని పలు ప్రాంతాల్లో నగర ప్రకాష్ ఉత్సవ్‌లు,భజన కీర్తనలు,గురుగ్రంథ్ సాహెబ్ గ్రంథ పఠనం,నిషాన్ సాహెబాన్,షాబాద్ కీర్తనలు,జాతా తెరా జాతా ఇస్త్రీ సత్సంగ్,కీర్తనీ జాథావంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో ప్రధానంగా గట్కా మార్షల్ ఆర్ట్స్ సాహసోపేతమైన విన్యాసాలు,పంజ్ ప్యారాస్ జై తెగంగ్ గట్కా ఆఖారావంటి కార్యక్రమాలు జయంతి వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయన్నారు. నవంబరు 1వ తేదిన సికింద్రాబాద్ సాహెబ్ గురుద్వారా ఆధ్వర్యంలో నగర్ కీర్తన కార్యక్రమం సికింద్రాబాద్‌లోని గురుద్వారానుంచి నగర కీర్తన్ యాత్ర ప్రారంభం అయి,క్లాక్ టవర్,బాటా,ప్యాట్నీ సర్కిల్,కింగ్స్‌వే,మోండా మార్కెట్,ఆల్ఫా హోటల్‌నుంచి తిరిగి గురుద్వారాకు చేరుకుంటుందన్నారు. నవంబరు,3వ తేదిన ఆశోక్ బజార్‌లోని గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరపున నగర్ కీర్తన్ యాత్ర ఆశోక్‌బజార్‌నుంచి ప్రారంభం అయి, సిద్దిఅంబర్‌బజార్, జాంబాగ్, పుత్లీబౌలి,సెంట్రల్ గురుద్వారా సాహెబ్, గురుద్వారా సింగ్ సభకు చేరుకుంటుందన్నారు. నవంబరు,4వ తేదిన రాత్రి కీర్తన్ దర్బార్ కార్యక్రమాన్నికూడ భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు, వాస్తవానికి జయంతి వేడుకలు అక్టోబరు 24వ తేదినుంచియే ప్రారంభం అయ్యావన్నారు. నవంబర్,5వ తేదిన ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలవరకు నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో విశాల్ దీవన్,ప్రకాష్ ఉత్సవ్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు,జయంతి వేడుకల్లో సుమారు 25వేలకుపైగా భక్తులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ వేడుకల్లో యు.ఎస్.ఏ. నుంచి భాయ్ బాల్‌జీత్ సింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత,పంజాబ్‌నుంచి మరో ప్రముఖ వ్యక్తి తదితర ప్రముఖులు విచ్చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దేవుడు ఒక్కడే,నేటికి గురు నానక్‌ను అన్ని మతాలవారు ఆరాధిస్తారని, గురునానాక్ సందేశం ప్రపంచ దేశాలకు గొప్ప శాంతి సందేశాన్ని అందించారని,తమ గురుద్వారాలద్వారా జయంతి వేడుకలతోపాటు పలు సామాజీక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వారు వివరించారు. గురునానక్ నాడు స్వయంగా లంగర్ సామాగ్రిని తీసుకువచ్చి, ఆకలితో ఆలమటించే పేదలకు అన్నంపెట్టి వారి ఆకలిని తీర్చేవారని, అందుకే ప్రతి గురుద్వారాల్లో కుల,మతాలకు అతీతంగా మధ్యాహ్నం, రాత్రిపూట నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాన్నికూడ నిర్వహించి, రోగులకు కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తున్నట్లు,గైనాకాలజీ,ఆర్థో,డెంటల్ తదితర వైద్య నిపుణులచే వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, సికింద్రాబాద్‌లోని గురుద్వారాలో కేవలం రూ.300లకే డయాలాసిస్ చికిత్సను అందజేస్తున్నట్లు, ఉదయం టిఫిన్,లంచ్,డిన్నర్‌కూడ ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జగ్‌మోహన్ సింగ్,జోగేంద్రసింగ్ ముద్రల్,బచన్‌సింగ్‌లతోపాటు గురుద్వారా ప్రబంధక్ కమిటీల తరపున పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇబ్బందులు పడకుండా. .!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అశోక్ నగర్, ఎస్ బీ హెచ్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ .పావని వినయ్ కుమార్ అశోక్ నగర్ లోని కాలనీ తో పాటు పరిసర ప్రాంతాల్లో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక కాలనీ వాసులు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం కార్పొరేటర్ గారు, సిబిడి శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వినోద్,అశోక్ నగర్ ఎ.ఈ, గోపాలకృష్ణ మరియు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ కలిసి కాలనీ లో పర్యటించారు.స్థానికులతో మాట్లాడి విద్యుత్ సమస్యను అధికారులకు వివరించారు.కాలనీ లో ఏర్పాటు చేసిన ఆర్ ఏం యూ బాక్స్ లో ఏర్పడ్డ సాంకేతిక లోపం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలుకొని,అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ నెహ్రూ నాయక్తో ఫోన్ లో మాట్లాడారు,వెంటనే సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ గారు సూచించారు.వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి మూడు రోజుల్లో ఆర్ ఏం యూ(%=వీఖ%)బాక్స్ లో ఏర్పడ్డ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు కార్పొరేటర్ గారికి హామీ ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలో లిబిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్,నాయకులు శివ కుమార్,సాయి కుమార్,రఘు యాదవ్,అభిషేక్, సంయుక్త రాణి మరియు స్థానిక కాలనీ వాసులు నాగరాజ్,హాన్స్ రాజ్,విఠల్ రావు,వెంకటేశం, శ్యామ్ సుందర్,రమణ, సురేష్,సంగీతలి తదితరులు పాల్గొన్నారు.

### చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌వద్ద జరిగిన ఘటనలో గాయాలకు గురిఅయిన డి.సి.పి.ని పరామర్శించిన పోలీసు అధికారుల సంఘం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర పోలీసు, హైదరాబాద్ నగర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు వై. గోపిరెడ్డి, నగర అధ్యక్షులు నల్ల శంకర్‌రెడ్డిల నేతృత్వంలో సోమవారం చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌వద్ద జరిగిన ఘట నలో గాయపడి సోమాజీ గూడ లోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందు తున్న సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్యకుమార్, ఆయన గన్‌మెన్ వి.ఎస్.ఎన్.మూర్తిలను పోలీసు అధికారుల సంఘం ప్రతినిధి బృందంకల్సి పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అధికారుల సంఘం తరపున తమవంతు పూర్తి మద్దతు ఉంటుందని,ఈ ఘటనలో డి.సి.పి.,ఆయన గన్‌మెన్‌లు వెంటనే స్పందించి, రౌడీషీటర్‌పై చూపిన ధైర్య,సాహసాలు ప్రదర్శించడంపట్ల ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నట్లు వారు చెప్పారు.

### పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చార్మినార్‌వద్ద సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సౌత్ జోన్ తరపున డి.సి.పి. స్నేహా మెహ్రా ఆధ్వర్యంలో చార్మినార్‌వద్ద సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రాఫిక్ డి.స.ఇప. ఆర్.వేంకటేశ్వర్లు, జోన్‌కి చెందిన ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,యువకులు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సాల్లో భాగంగా నిర్వహించిన ఏస్.ఏ.రైటింగ్ లో ఉత్తమ స్థానంను పొందిన విజేతలకు కులీకుతుబ్ షా స్టేడియంలో డి.సి.పి. ప్రత్యేకంగా బహుమతులను ప్రధానం చేశారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రోప్ ఆపరేషన్‌ను చేపట్టిన సెంట్రల్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసు అధికారులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నగర ట్రాఫిక్ పోలీసు విభాగంలో ప్రత్యేక రోప్ ఆపరేషన్‌ను చేపట్టి,రోడ్లు,ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిమీద కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సెంట్రల్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ డి.సి.పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా రోప్ ఆపరేషన్‌కు శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా డి.సి.పి. శ్రీనివాస్ మాట్లా డుతూ రోప్ ఆపరేషన్‌ను అఫ్జల్‌గంజ్ చౌరస్తానుంచి ప్రారంభించి, ఉస్మానియా ఆసుపత్రి,సిద్ది అంబర్‌బజార్,జాంబాగ్ రోడ్డువరకు కొనసాగించడం జరిగిందని, ఈ ఆపరేషన్‌లో అనుమతి లేకుండా రోడ్లు,ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు, పార్కింగ్‌చేసి వాహనాలను తమ పోలీసులు స్వాధీనం చేసుకుని వ్యాన్‌లోకి తరలించడం జరిగిందన్నారు. ఫుట్‌పాత్‌లు,రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాల యాజమానులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఏమాత్రం నిబంధనలను ఉల్లంఘిస్తే, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రత్యేక రోప్ ఆపరేషన్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపారులమీద 48 కేసులను నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ట్రాఫిక్ అదనపు డి.సి.పి. రాములు, ఈస్ట్‌జోన్ డివిజన్ ఏ.సి.పి. శ్రీనివాస్,ఎస్.ఐ.లు,పోలీసులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదం!!...



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎ న్. రాం చందర్ రావు గారు శ్రీ విధు శేఖర భారతీ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన తో పాటు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, నిర్మల్ శాసన సభ్యులు శ్రీ మహేశ్వర్ రెడ్డి , ప్రముఖ వేద పండితులు శ్రీ రాచర్ల రవీంద్ర ఆశీస్సులు పొందిన వారి లో ఉన్నారు. వ్యాసోజుల రాధా కృష్ణ శర్మ రవి ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సుల కార్యక్రమం లో సహాయ ఏర్పాట్లు చేశారు.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

### నేడు కర్మన్ ఘాట శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీలు 29బుధవారము ఉ.9.30 ని.ల నుండి దేవాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆధ్వర్యములో, చైర్మన్ మరియు ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది మరియు హాజరైన భక్తుల సమక్ష ములో లెక్కించునున్నట్లు ఆలయ ఈవో లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు

## భారత స్మార్ట్‌ఫోన్ రంగంలోకి కొత్త పోటీదారు నవంబర్ 19న 'వాబుల్' తొలి మొబైల్ విడుదల




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న వినియోగదారుల సాంకేతిక బ్రాండ్ వాబుల్, నవంబర్ 19న న్యూ ఢిల్లీలో ఘనంగా జరగనున్న ఆవిష్కరణ కార్యక్రమంలో తన తొలి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయనుంది. దేశంలో రూపకల్పన చేసి, దేశంలోనే తయారు చేసిన ఈ ప్రీమియం మొబైల్ ఫోన్ "భారతంలో తయారీ ప్రపంచానికి అంకితం" అనే నినాదంతో మార్కెట్‌లోకి రానుంది. 2025-26 ఆర్థిక సంవత్సరపు చివరినాటికి ఈ ఫోన్‌ను పలు విదేశీ దేశాల్లో కూడా విక్రయించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది.వాబుల్ ఇప్పటికే టెలివిజన్ రంగంలో తన ముద్ర వేసింది. ముఖ్యంగా 116.5 అంగుళాల తెర కలిగిన వాబుల్ మాగ్జిమస్ అనే టెలివిజన్‌ను భారతదేశపు అతిపెద్ద తెరగా పరిచయం చేసి విశేష గుర్తింపు పొందింది.ఇండ్కల్ టెక్నాలజీస్ సంస్థ ప్రధాన అధికారి ఆనంద్ దూబే మాట్లాడుతూ "వాబుల్ అనేది భారతీయ రూపకల్పన, ఆవిష్కరణ, సృజనాత్మకతకు ప్రతీక. టెలివిజన్ రంగంలో మేము సాధించిన విజయానంతరం, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ రంగంలోకి అడుగుపెడుతున్నాము. నేటి యువతకు ధైర్యం, భావ వ్యక్తీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసే కొత్త పరికరాన్ని అందించడమే మా లక్ష్యం. ఈ మొబైల్ స్వతంత్రంగా ఆలోచించే, సృష్టించే భారతీయుల కోసం రూపొందించబడింది" అని అన్నారు. ఇండ్కల్ టెక్నాలజీస్ గురించి: బెంగళూరు కేంద్రంగా కలిగిన ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది వినియోగదారుల ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, స్మార్ట్ పరికరాల తయారీ, పంపిణీ మరియు సేవలలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సంస్థ. భారతీయ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక ఉత్పత్తులు అందించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. వాబుల్ గురించి: ఇండ్కల్ సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరణాత్మక ఆలోచనలతో పుట్టుకొచ్చిన వాబుల్, భారతీయ జీవనశైలికి నూతన రూపం ఇస్తున్న స్వదేశీ సాంకేతిక బ్రాండ్. దేశపు అతిపెద్ద టెలివిజన్ "వాబుల్ మాగ్జిమస్"తో విజయాన్ని అందుకున్న ఈ సంస్థ, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ రంగంలో అడుగుపెట్టి "మేడ్ ఇన్ ఇండియా" గర్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు సిద్ధమవుతోంది.

### బీజేపీ నేత ఉపేందర్ రెడ్డి చొరవతో మురుగునీటి సమస్య పరిష్కారం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కా జిగిరి బీజేపీ సీనియర్ నేత ఉపేందర్ రెడ్డి చొరవతో నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని లోని సంతోష్ కాల నీలో మురుగునీటి సమస్య పరిష్కార మైం ది. కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు మం గళవారం ఆయన, జలమండలి డీజీఎం రాజు, మేనేజర్ కృష్ణప్రసాద్ తో కలిసి సంతోష్ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ..తమ కాలనీలో గత కొంత కాలంగా డ్రైనేజీ నీరు రెగ్యులర్ గా బ్లాక్ అవుతోందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఉపేందర్ రెడ్డి సివరేజ్ సిబ్బందిని కాలనీకి పిలిపించి డ్రైనేజీ , బ్లాక్ మొత్తం క్లీన్ చేయించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు ఈ సందర్భంగా ఆ కాలనీ వాసులు ఉపేందర్ రెడ్డికి, జలమండలి అధికారులకు, సిబ్బం దికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైతే కొత్త లైన్ ప్రతి పాదన పెట్టి, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉపేందర్ రెడ్డి జలమండలి, డీజీఎం, మేనేజర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, నాయకులు శ్యామ్, దినేష్, సాయి, చంద్రకళ, ఉమాదేవి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌కు మద్దతు తెలిపిన తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జీలకర్ర రవికుమార్ మద్దతు తెలిపారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో పార్టీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఐ ఏ ఎస్ కోనపరెడ్డి హరి ప్రసాద్, డాక్టర్ సింగం శ్రీనివాసులుతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన ఈ 10 సంవత్సరాల కాలంలో మూడు ప్రధాన పార్టీల చేతిలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని అన్నారు. మూడు పార్టీలకు దీటుగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పురుడు పోసుకుందని వెల్లడించారు. ఈ పార్టీలను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సామాజిక తెలంగాణ దిశగా ముందుకెళ్తూ తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని సూచించారు. నూతన నాయకత్వాన్ని తెలంగాణకు అందిస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లలో కేంద్రం కీలకపాత్ర వహించాలని కోరారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని, మంత్రులు కమిషన్ల కోసం పోట్లాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో 33 జిల్లాల్లో రథయాత్ర చేపడతామని పేర్కొన్నారు. యువకులు, విద్యావంతులకు తమ పార్టీ అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు వావిళ్ళ సురేష్, ప్రొఫెసర్ జలాలుద్దీన్, విజయ రెడ్డి ,ఉదయ్ సింగ్, మేకల సారయ్య, రాజు, ప్రభాకర్, భూపాలపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రామదాసు స్మారక పురస్కారాలు ప్రదానం!!

సాహిత్య రత్న చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ పురస్కారాల ప్రధానోత్సవం త్యాగరాయ గానసభలో జరిగింది.శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి /ఎమ్మెల్సీ గో రె టి వెంకన్న అతిథులుగా పాల్గొన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు – బింగి నరేందర్ గౌడ్ చిక్కా రవికిరణ్(అధ్యక్షులు) చిక్కా దేవదాసు చిక్కా శంకర్ చిక్కా శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.అశోక్ కుమార్ హీరావత్ కే.శ్రీనివాస్ రావు దేవిడ్ రాజు లను సత్కరించారు.కళాకారులను గాయనీ గాయకులను రచయి తలను జర్నలిస్ట్ లకు పురస్కారాలు ఇచ్చారు.చంద్ర శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి ఉల్లాసంగా జరిగింది.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**



# సెరీన్ కమ్యూనిటీస్ ప్రతిమా గ్రూప్ జాయింట్ వెంచర్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సీనియర్ సిటిజన్ల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జీవన సముదాయాల అభివృద్ధి దిశగా పెద్ద అడుగు పడింది. భారతదేశంలో అగ్రగామి సీనియర్ లివింగ్ ఆపరేటర్ సెరీన్ కమ్యూనిటీస్ బై కొలంబియా పసిఫిక్ మరియు ప్రతిమా గ్రూప్ల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం తెలంగాణలో సెరీన్ కమ్యూనిటీస్ అధికారిక ప్రవేశాన్ని సూచించడమే కాకుండా, హైదరాబాద్‌లో సుమారు 400 కోట్ల భారీ పెట్టుబడికి నాంది పలుకుతోంది. ఈ భాగస్వామ్యంతో రెండు ప్రాజెక్టులు రూపుదిద్దుకోనున్నాయి. వాటిలో మొదటి ప్రాజెక్ట్ సెరీన్ బిల్వాణి వన్ ఇప్పటికే రేరా అనుమతి పొందింది. శంకర్‌పల్లిలో నిర్మాణం ప్రారంభమవగా, రెండో ప్రాజెక్ట్ వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం సెరీన్ కమ్యూనిటీస్ భారతదేశంలో 10 కమ్యూనిటీలను నిర్వహిస్తోంది. 1,700కి పైగా నివాస యూనిట్లలో 2,400 మంది సీనియర్లకు సేవలు అందిస్తూ, బెంగళూరు, చెన్నై, మైసూరు, కొచ్చి, పుణే మరియు ఇప్పుడు హైదరాబాద్‌లో 13 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. లైఫ్‌బ్రిడ్జ్ గ్రూప్ ఆధ్వర్యంలోని సెరీన్ కమ్యూనిటీస్‌కి మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, కొలంబియా పసిఫిక్ మేనేజ్‌మెంట్ (సియాటిల్) వంటి విశ్వసనీయ భాగస్వాములు మద్దతునిస్తున్నారు.

శంకర్‌పల్లిలోని "గ్రీన్ జోన్"లో ఉండే ఈ ప్రాజెక్ట్, రైల్వే స్టేషన్‌కు 7 నిమిషాల దూరంలో, ఎయిర్‌పోర్ట్‌కు గంటలోపు దూరంలో ఉండి, ఔటర్ రింగ్ రోడ్, తెల్లాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలకు సులభంగా చేరుకునే సౌలభ్యాన్ని కల్పిస్తోంది. ప్రాజెక్ట్‌లో సీనియర్-ఫ్రెండ్లీ జిమ్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిజియోథెరపీ సెంటర్, 24%ఇ%7 హెల్త్, వెల్‌నెస్ సెంటర్, థెరపీ గార్డెన్స్, వాకింగ్ మరియు సైక్లింగ్ ట్రాక్స్, ల్యాండ్‌స్కేప్ ఓపెన్ స్పేసెస్, డైనింగ్ మరియు రీక్రియేషన్ జోన్‌లు వంటి అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. సెరీన్ కమ్యూనిటీస్ బై కొలంబియా పసిఫిక్ కో-ఫౌండర్, డైరెక్టర్ , గ్రూప్ సీఈఓ రాజగోపాల్ జి. మాట్లాడుతూ "హైదరాబాద్‌లో మేము సీనియర్ లివింగ్‌కు కొత్త దశను తెస్తున్నాం. ఇది వైద్య పర్యవేక్షణ, సాంకేతిక వెల్‌నెస్, స్వతంత్ర జీవనాన్ని కలిపిన సమగ్ర అనుభవం. ప్రతిమా గ్రూప్ వంటి విశ్వసనీయ భాగస్వామితో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం గర్వకారణం," అన్నారు.ప్రతిమా గ్రూప్ డైరెక్టర్ ఏ.బి.వి.ఎస్. ప్రకాష్ రావు మాట్లాడుతూ "ప్రతిమా గ్రూప్ ఎల్లప్పుడూ నాణ్యత, విశ్వసనీయతకు కట్టుబడి ఉంటుంది. సెరీన్ కమ్యూనిటీస్‌తో కలసి హైదరాబాద్ ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాల సీనియర్ లివింగ్ అనుభవాన్ని అందించడం మాకు ఆనందంగా ఉంది," అన్నారు.

# కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ స్మార్ట్ వార్డుతో రోగులకు ఏఐ టెక్నాలజీ సేవలు

## డోజీ హెల్త్ ఏఐ టెక్నాలజీతో రోగులకు వైద్య సేవలు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్, బేగంపేటలో డోజీ గ్లోబల్ ఎఐ ఆధారిత రిమోట్ పేషెంట్ మానిటరింగ్ (ఆర్పిఎం) మరియు ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ (ఈడబ్ల్యూస్)లో అగ్రగామి సంస్థతో కలిసి స్మార్ట్ వార్డ్స్ పేరుతో మెరుగైన రోగి భద్రతా ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని మంగళవారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ప్రారంభించారు.

ఈ ఏఐ టెక్నాలజీ హాస్పిటల్ వైద్యసేవల్లో విప్లవాత్మక ముందడుగుగా మారుతోంది. ఐసియూలలో ఏ విధంగా 24 గంటలు రోగి ఆరోగ్య పర్యవేక్షణ ఉంటుందో అలాగే ఎఐ ఆధారిత సంరక్షణతో నూతన స్మార్ట్ వార్డు కార్యక్రమాన్ని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చినట్టు కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవ్ తెలిపారు. ప్రతి రోగి ఏ వార్డులో ఉన్నా ఐసియు స్థాయి పర్యవేక్షణ పొందేలా సురక్షితమైన ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటుచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్ సుధేష్ పాటిల్ మాట్లాడుతూ ఐసియులో ఏ విధంగా రోగుల ఆరోగ్య పర్యవేక్షణ ఉంటుందో అలాగే ఎంపిక చేసిన వార్డులలో డోజీ గ్లోబల్ ఏఐ టెక్నాలజీతో రూపొందించిన కాంటాక్ట్స్ ఆర్పిఎం, మరియు ఈ డబ్ల్యూ టెక్నాలజీని




రోగి బెడ్ కింద సన్నని సెన్సార్ అమర్చడం%అ% ద్వారా రోగి హార్ట్ బీట్, శ్వాస, బీపీ, ఆక్సీజన్ లెవల్స్, ఉష్ణోగ్రతను నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఎఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు ఈ డేటాను విశ్లేషిస్తూ రోగి పరిస్థితి క్షీణించే ముందు ముందస్తు హెచ్చరికలు పంపుతుంది. ఈ రియల్ టైం పర్యవేక్షణతో రోగి పరిస్థితి విషమించకముందే డాక్టర్లు తగిన వైద్యసేవలు అందించేందుకు వీలవుతుందని తెలిపారు. కోడ్ బ్లూ సంఘటనలను తగ్గించేందుకు అవకాశముంటుందన్నారు. ఇది క్లినికల్ ఖచ్చితత్వం మరియు రోగుల నమ్మకాన్ని పెంచుతుందన్నారు.

ఈ సందర్భంగా డోజీ సీనియర్ డైరెక్టర్ కౌశల్ పాండ్యా మాట్లాడుతూ ఎఐ టెక్నాలజీని వైద్య సేవలలో సమగ్రంగా అనుసందానం చేయడం ద్వారా రోగికి స్థిరమైన వైద్యసేవలను అందించేందుకు అవకాశముంటుందన్నారు. ప్రస్తుతం డోజీ ఏఐ టెక్నాలజీ భారతదేశంతో పాటు అమెరికా, టాంజానియా, యుఏఈలలో మూడు వందలకు పైగా హాస్పిటల్స్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ టెక్నాలజీ స్మార్ట్ హెల్త్ కేర్ మౌలిక సదుపాయాల్లో గ్లోబల్ లీడర్ గా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# వివిధ రంగాల్లో జిల్లా స్థాయి పోటీలకు అర్హులైన యువత పేర్లను నమోదు చేసుకోవాలి- ఎస్. సుధాకర్‌రావు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నవంబరు,11వ తేదిన జిల్లా యువజన ఉత్సవాలు,సైన్స్ మేళాను సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారి ఎస్. సుధాకర్‌రావు తెలిపారు. ఈ మేళాలో జానపద సంగీతం,జానపద నృత్యం,కథ రచన,పేయింటింగ్,వక్తృత్వం పోటీ,కవిత్వంవంటి పలు విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలను నవంబరు,11వ తేదిన జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు తగిన అర్హతను సాధిస్తారని ,రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన యువ కళాకారులు జనవరి,10వ తేది,2026నుంచి జనవరి,12వ తేదివరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయిలో నిర్వహించే 29వ జాతీయ యువజనోత్సవాల్లో పాల్గొని,కళా ప్రదర్శనలు ఇచ్చే అవకాశం పొందుతారని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే యువతకు 15సంవత్సరాలనుంచి 29 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలని, ఆసక్తి కలిగిన యువతి,యువకులు తమ పుట్టిన తేది,ఆధార్ కార్డు,చిరునామా,ఫోన్ నెంబర్,కళా ప్రదర్శనలు పేరుతోపాటు పూర్తి వివరాలతో ఈ మెయిల్‌ద్వారా లేదా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం,హైదరాబాద్ నందు వచ్చే నవంబరు,7వ తేదిలోపు సాయంత్రం 5.00 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవల్సి ఉంటుందని ఎస్. సుధాకర్‌రావు తెలిపారు.

# హైదరాబాద్‌లో వేగవంతమైన 10 నిమిషాల డెలివరీ సేవలను విస్తరించిన ఫ్లిప్‌కార్ట్ మినిట్స్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తన త్వరిత వాణిజ్య విభాగం ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ సేవలను హైదరాబాద్‌లో విస్తరించింది. కేవలం 10 నిమిషాల్లోనే నిత్యావసర వస్తువులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పర్సనల్ కేర్, మొబైల్స్, భారీ ఉపకరణాలు, ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను వినియోగదారుల గడపకు చేరవేయడానికి కొత్త మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేసింది. కాంతరెడ్డి నగర్, మధుర నగర్, నిజాంపేట, కింగ్ కోటి, హైదర్‌గూడ, వనస్థలిపురం వంటి ప్రముఖ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ ఎం ఎఫ్ సి ల ద్వారా హైపర్‌లోకల్ డెలివరీ సేవలు మరింత వేగవంతం కానున్నాయి.ప్రాంతీయ వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని, అమ్మమాస్, సిద్దిపేట, ఎవ్రీడే, కోథాస్, ఫ్రీడమ్ ఆయిల్ వంటి స్థానిక ప్రసిద్ధ బ్రాండ్లు కూడా ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలు అందించడానికి ఫ్లిప్‌కార్ట్ హైదరాబాద్ అంతటా వెయ్యికి పైగా స్థానిక విక్రేతలు, రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో భాగస్వామ్యం చేసుకుంది. ఇది స్థానిక వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను సృష్టించడమే కాకుండా, పర్యావరణ అనుకూలమైన వృద్ధిని కూడా ప్రోత్సహించనుంది. ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ సేవలు బలమైన సరఫరా గొలుసు నెట్‌వర్క్‌లు, ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాలతో మద్దతు పొంది, సాంకేతికత ఆధారిత వేగవంతమైన డెలివరీని నిర్ధారించనున్నాయి.ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, సప్లై చైన్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, రీకామర్స్ విభాగాల హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ బద్రి మాట్లాడుతూ "భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన పట్టణ మార్కెట్లలో ఒకటైన హైదరాబాద్‌లో మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లను ప్రారంభించడం ద్వారా మా త్వరిత వాణిజ్య సేవలను విస్తరించడంలో మేము కీలక అడుగు వేస్తున్నాం. స్థానిక విక్రేతలు, సంఘాలతో కలసి ఒక సమగ్ర పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం మా లక్ష్యం," అన్నారు.ఈ కొత్త ఎం ఎఫ్ సి లతో ఫ్లిప్‌కార్ట్ సరఫరా గొలుసు బలపడడమే కాకుండా, లాజిస్టిక్స్ మరియు చివరి మైలు డెలివరీ రంగాలలో వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో ఏర్పడనున్నాయని సంస్థ వెల్లడించింది.

# నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ మండల కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఈ చామ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు చీఫ్ గెస్టుగా హాజరుకాగా, వార్షికప్రణాళికలో భాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, కంప్యూటర్, జీకే, సైన్స్ విద్యార్థులతో ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, మానస, ఈ చామ్స్ కోఆర్డినేటర్ దివ్య, వైస్ ప్రిన్సిపల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు మద్ధతుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి విస్తృత ప్రచారం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావునగర్ డివిజన్‌లో మంగళవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్ధతుగా ఆయన డివిజన్ పరిధిలోని యాదగిరి నగర్‌లో బూత్ నెంబర్ 141 నుండి 145 వరకు బూత్ కమిటీ మీటింగ్ నిర్వహించి, జోరుగా ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్, మనోజ్, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, తాండూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్యరూపంలో ప్రజా సేవ చేయడం మా అదృష్టం : శ్రావణి

# శ్రావణి – రోగుల మనసుకని

- సరికొత్త టెక్నాలజీతో వైద్యరంగంలో సంచలనాలు నమోదు
- కెపిహెచ్‌బి మెట్రో స్టేషన్‌కి శ్రావణి హాస్పిటల్‌గా నామకరణం
- మెట్రో స్టేషన్‌లో అధునాతన వైద్య పరీక్షా పరికరం ప్రారంభం

Sravani Hospitals
Multi-specialty Excellence







హైదరాబాద్, మేజర్‌న్యూస్: నగరంలో నిత్యం అత్యంత రద్దీగా ఉండే కెపిహెచ్‌బి మెట్రో స్టేషన్‌కు తమ హాస్పిటల్ పేరు నామకరణం చేయడం చాలా సంతోషంగా ఉందని దీనికి సహకరించిన ఎల్ అండ్ టి మెట్రో అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ హాస్పిటల్ పేరు సాధించడంలో ప్రజల ఆశీస్సులు, తమ సిబ్బంది శ్రమ ఎంతో ఉందని శ్రావణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణి తెలిపారు. మంగళవారం కెపిహెచ్‌బి మెట్రో స్టేషన్ నామకరణం, స్టేషన్‌లో సరికొత్త జపాన్ టెక్నాలజీతో రోగులకు అత్యంత సులువుగా వైద్య పరీక్షలు స్వతహాగా చేసుకునే అదునాతన పరికరం ప్రారంభం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఎండి శ్రావణితో పాటు మెట్రో రైల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణితో జ్యోతి ప్రజ్వలన అనంతరం నామకరణం, అధునాతన పరికరం ఏర్పాటు అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్యరంగం ద్వారా ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టం అని, అధునాతన పరిజ్ఞానంలో వైద్యరంగంలో వస్తున్న పెను మార్పులను తమ హాస్పిటల్, సిబ్బంది అందుపుచ్చుకోవడంలో ముందుంటుందని తమ హాస్పిటల్ ద్వారా వేలాది మంది రోగులకు వైద్యం అందించిన అనంతరం వారి చిరునవ్వు ద్వారా తమకు తెలిపిన కృతజ్ఞతలు అంతులేని ఆనందాన్నిస్తుందని ఆమె తెలిపారు. అలాగే నగరంలో ఎన్నో కార్పొరేట్ హాస్పిటల్‌కి దీటుగా అనుభవిజ్ఞులైన తమ సిబ్బంది రోగులకు సేవలు అందిస్తున్నారని అందుకే తమ పేరు అనతి కాలంలోనే రెండు రాష్ట్రాల్లో ప్రాముఖ్యం పొందిందని తెలిపారు ఇంకా ప్రజలకు చేరువ కావాలని ఉద్దేశంతో జపాన్ టెక్నాలజీతో కూడిన వైద్య పరికరాన్ని మెట్రో స్టేషన్‌లో ఏర్పాటు చేశామని, త్వరలోనే అన్ని ప్రజా సంబంధిత పరిసరాల్లో దీన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో వైద్యరంగం మరింత చేరువ చేయడానికి తాము కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రజా సేవ చేయడంలో తమకు సహకరిస్తున్న సిబ్బందికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మౌలాలిలో అభివృద్ధి పనుల్లో వేగవంతం చేయండి

### ఎంపీ ఈటల రాజేందర్‌కు.. కార్పొరేటర్ సునీత యాదవ్ వినతి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎలక్షన్ కోడ్ నెపంతో మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లలో ఇటీవల నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులలో తీవ్ర జాప్యం చేస్తున్నా రని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ హనుమాన్ నగర్, దీన్ దయాళ్ నగర్ కాలనీలలో శాంక్షన్ అయిన బాక్స్ డ్రైన్, సిసి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఎలక్షన్ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ఆమె కోరారు. కొన్ని కాలనీ లలో ప్రజల అభ్యర్థన మేరకు వివిధ సమస్య లను కార్పొరేటర్, ఎంపీ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కార ణంగా దెబ్బతిన్న మౌలాలిలోని ప్రధాన రహ దారులను బాగు చేయాలన్నారు. జేబీఆర్ స్కూల్ రోడ్, పీబీ కాలనీ, షఫీ నగర్,రాక్ చర్చి , ఎంజే కాలనీ, శివానందనగర్ కాలనీల లో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ ఆయా పనులకు తగిన నిధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ప్రసాద్ చౌదరి, శాంతరావు, వినయ్, మోహన్, మనోజు తదితరులు పాల్గొన్నారు.

## నివాళి



ఏ పీ వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టర్ బోడపాటి రాజన్న కి ఘన నివాళులు అర్పించారు బండారు దత్తాత్రేయ.బోడపాటి కుమారుడు రామకృష్ణ ఇతర బీజె పీ నేతలు పాల్గొన్నారు. : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా అధికారులు పని చేయాలి

### హైదర్ నగర్ జలమండలి కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా అధికారులు పనిచేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం హైదర్ నగర్ జలమండలి కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డైరెక్టర్ ఆపరేషన్స్ పీవీ శ్రీధర్, సీజీఎం నారాయణ , జనరల్ మేనేజర్లు కృష్ణ , శ్రీనివాస్ రెడ్డి , హరిశంకర్ , కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,, రాగం నాగేందర్ యాదవ్ , హమీద్ పటేల్ ,దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలు పరిగణలోకి తీసుకొని అత్యవసర పనులపై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. అంతే కాకుండా పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇక భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల వ్యవస్థను ఆధునీకరించాలని అన్నారు. ప్రస్తుతం మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కలుషిత జలాల సరఫరా లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా అధికారులు పని చేయాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎంలు నారాయణ, నాగ ప్రియ, శరత్ రెడ్డి, నరేందర్,మేనేజర్లు నాయకులు సంజీవరెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్,మంత్రి ప్రగడ సత్యనారాయణ, %వీణ% ఇబ్రహీం మరియు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# 3 ఏళ్లు పూర్తి చేసుకున్న మార్సెలస్ గిఫ్ట్ సిటీ హబ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మూడేళ్ల క్రితం మార్సెలస్ ఇన్వెస్ట్ మెంట్ మేనేజర్స్ ఒక స్పష్టమైన విజన్‌తో గ్లోబల్ కాంపౌండర్స్ వ్యూహాన్ని ఆవిష్కరించింది. "అంతర్జాతీయంగా ప్రీమియర్ సంస్థల వృద్ధి గాథలో పాలుపంచుకోవడం"లోను ఉత్తర అమెరికా, యూరప్, ఆసియాల్లో పెట్టుబడు లను కేటాయించే అవకాశాలను భారతీయు లకు కల్పిం చడమే ఆ లక్ష్యం.నేడు ఈ విజన్ విజయవంతంగా మూడేళ్లు పూర్తి చేసుకుం దని మార్సెలస్ సగర్వంగా తెలియజేస్తోంది. పీఎంఎస్, ఏఐఎఫ్, అడ్వైజరీ ప్లాట్‌ఫామ్‌ల వ్యాప్తంగా సంస్థ యొక్క గ్లోబల్ కాంపౌండర్స్ వ్యూహం నిర్వహణలోని మొత్తం ఆస్తుల పరిమాణం రూ. 300 కోట్ల మార్కును తాకింది.అగ్రగామి గిఫ్ట్ సిటీ హబ్‌ను నిర్వహించబడుతున్న ఈ వ్యూహమనేది, ఇన్వెస్టర్లకు పెట్టుబ డుల్లో వైవిధ్యంపరమైన ప్రయోజ నాలతో పాటు 2022 అక్టోబర్‌లో ప్రారంభమైనప్పటి నుంచి వార్షిక ప్రాతిపదికన 27.30 శాతం (రూ.లలో) రాబడులను అందించి ంది.ఈ మైలురాయ నేది ఆరంభం మాత్రమేనని మార్సెలస్ నాయకత్వ బృందం పేర్కొంది. అలాగే, "భారతీ యులు తమ కష్టార్జితాన్ని కేవలం భారత్‌లోని లిస్టెడ్ కంపెనీల్లోనే కాకుండా ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా వ్యాప్తంగా ప్రీమియర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లో కూడా ఇన్వెస్ట్ చేసే అవకాశాలను కల్పించాలని, వాటి వృద్ధి గాథలో పాలుపంచుకోవడం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను వారు పొందేందుకు తోడ్పడాలని మేము కలగన్నాం. గిఫ్ట్ సిటీ నిబంధనల్లో సంస్కరణలు, మీ తోడ్పాటు దన్నుతో, పీఎంఎస్, ఏఐఎఫ్ అడ్వైజరీ ప్లాట్‌ఫాంల వ్యాప్తంగా మార్సెలస్ యొక్క గ్లోబల్ కాంపౌండర్స్ అసెట్స్ రూ. 300 కోట్లకు చేరాయి.మీ మద్దతుకు ధన్యవాదాలు.రాబోయే రోజుల్లో మీకు మరింత మెరుగ్గా సేవలు అందించే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నాం" అని తెలిపింది.

## బ్రెయిన్ స్ట్రోక్ అనేది భారతదేశంలో తెలంగాణలో పెద్ద ఆరోగ్య సమస్యగా మారింది

### డాక్టర్ సురేష్ కన్సల్టెంట్ న్యూరో ఇంటర్వేషన్ రేడియోలజిస్ట్ అపోలో ఆస్పిటల్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "భారతదేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కొత్త కేసులు గణనీయంగా పెరుగుతు న్నాయి. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 12 నుంచి 13 లక్షల కొత్త స్ట్రోక్ కేసులు నమోదవుతున్నాయి." "తాజా అంచనాల ప్రకారం భారతదేశంలో సుమారు 90 లక్షల కుపైగా ప్రజలు స్ట్రోక్ బాధతో జీవిస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు." "సాధారణ జనాభా ఆధారంగా చూస్తే, ప్రతి ఒక లక్ష మందిలో సుమారు 100 నుండి 150 మందికి ప్రతి సంవత్సరం మొదటి సారి స్ట్రోక్ సంభవిస్తున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి." "భారతదేశంలో నమోదవుతున్న స్ట్రోక్‌లలో సుమారు



70 నుండి 80 శాతం ఇస్కీమిక్ స్ట్రోక్‌లు కాగా, మిగిలినవి రక్తస్రావం వల్ల కలిగే హేమరాజిక్ స్ట్రోక్‌లుగా ఉన్నాయి." ఇస్కేమిక్ స్ట్రోక్‌లో 'గోల్డెన్ అవర్' అనే భావన చాలా ముఖ్యమైంది. స్ట్రోక్ వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభిస్తే రోగి కోలుకునే అవకాశం గణనీయంగా పెరుగు తుంది." స్ట్రోక్ వచ్చిన తర్వాత మొదటి 4.5 గంటలలో రోగి ఆసుప త్రికి చేరితే ఇంజెక్షన్ ద్వారా చికిత్స ఇవ్వవచ్చు. 24 గంటల లోపు వస్తే, రక్తనాళం లోని గడ్డను పరికరంతో తొలగించే మెకానికల్ థ్రాంబెక్టమీ అనే చికిత్స చేయవచ్చు." ఇస్కేమిక్ స్ట్రోక్‌లలో సుమారు 40% కేసులు పెద్ద రక్తనాళాలు మూసుకుపోవడం వల్ల వస్తాయి. ఇవి సాధారణ స్ట్రోక్‌ల కంటే తీవ్రమైనవిగా ఉంటాయి." మేజర్ స్ట్రోక్ అంటే, మెదడులో పెద్ద ప్రధాన రక్తనాళం మూసుకుపోవడం వల్ల శరీరంలో ఒక వైపు పూర్తిగా పక్షవాతం రావడం, మాటలుగానీ అవగాహనగానీ కోల్పోవడం వంటి తీవ్రమైన లక్షణాలు కనిపించే పరిస్థి తి. ఇటువంటి స్ట్రోక్‌లు సాధారణ స్ట్రోక్‌ల కంటే తీవ్రమైనవిగా ఉండి, తక్షణ చికిత్స అందించకపోతే ప్రాణాపా యం కలిగించే అవకాశం ఉంటుంది." మేజర్ స్ట్రోక్‌లో మెదడు ప్రధాన రక్తనాళం మూసుకుపోతే, 'మెకానికల్ థ్రాంబెక్టమీ' అనే ప్రత్యేక ప్రక్రియ ద్వారా ఆ రక్తగడ్డను ప్రత్యేక పరికరంతో తొలగించవచ్చు. ఈ విధానం ద్వారా రక్తప్రవాహం తిరిగి ప్రారంభమవుతుంది. ఇది రోగి త్వరగా కోలుకునే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది మరియు శాశ్వత పక్షవాతం నుంచి రక్షించగలదు." ఇస్కేమిక్ స్ట్రోక్‌లలో సుమారు 40% కేసులు పెద్ద రక్తనాళాలు మూసుకుపోవడం వల్ల వస్తాయి. ఇవి సాధారణ స్ట్రోక్‌ల కంటే తీవ్రమైనవిగా ఉంటాయి."

# రైతు శ్రేయస్సే మోడీ ప్రభుత్వ ధ్యేయం

## జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపించాలని పాదయాత్ర



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ రైతు శ్రేయస్సు మోదీ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రబీ సీజన్ 2025%-%26 కోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఎరువుల సబ్సిడీని ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమనిబీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. యూసుఫ్ గూడ లో బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతు గా పాదయాత్ర నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రబీ సీజన్ (2025%-%26) కాలానికి సంబంధించిన ఫాస్ఫేటిక్, పొటాషిక్ (%ూడఖ%) ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను నిర్ధారించడం ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు ఉపశమనం లభించనుంది. తెలంగాణ రైతుల తరపున ప్రధాని కి మరియు కేంద్ర మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని అన్నారు.

**రూ. 37,952 కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపు** రబీ సీజన్ కోసం కేంద్రం సుమారు రూ. 37,952.29 కోట్ల బడ్జెట్ కేటాయించిందని ఆయన వెల్లడించారు. దీని ద్వారా మోదీ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించిందన్నారు. ఈ నిర్ణయం వల్ల %ణూూ, చీఖూ% వంటి ఎరువులు రైతులకు సరసమైన ధరల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

**రైతు సంక్షేమం %-% మోదీ ప్రభుత్వ ప్రాధాన్యత..** కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని రాంచందర్ రావు చెప్పారు.

"ప్రతి సీజన్‌లో రైతుల అవసరాలను ముందే అంచనా వేసి ఎరువుల సబ్సిడీని పెంపొందించడం, సరఫరాను సమయానికి చేయడం మోదీ ప్రభుత్వ రైతు పట్ల నిబద్ధతకు నిదర్శనం" అని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ వైఫల్యం అయితే, తెలంగా ణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

"పల్లెల్లో కోతలు జరుగుతున్నా కొనుగోలు కేంద్రాలు తెరవక రైతులను ఇబ్బందుల్లోకి నెడుతోంది. కేంద్రం ఎరువులు సబ్సిడీతో అందిస్తే, రాష్ట్రం మాత్రం పంట కొనక రైతులను కష్టాల్లోకి నెడుతోంది" అని అన్నారు.రైతుల శ్రేయస్సు, వ్యవసాయ అభివృద్ధి, వ్యవసాయ రంగ స్థిరత్వం మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగు తుం డగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ద్రోహి విధానాలతో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతోందని రాంచందర్ రావు తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## "మొంథా" తుఫాను సంసిద్ధతపై సమీక్ష

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రయాణీకులకు ఉత్తమ భద్రతను కల్పించే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ. 'మొంతా' తుఫాను పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధత దిశగా రైలు కార్యకలాపాల భద్రత, కార్యాచరణ ప్రణాళికపై సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం నుండి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రాబోయే 'మొంతా'తుఫాను, దృష్ట్యా అన్ని విభాగాల ప్రధానాధిపతులతోపాటు పాటు ముఖ్యంగా విజయవాడ, గుంటూరు డివిజన్లతో కూడా వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జనరల్ మేనేజర్ తుఫానును ఎదుర్కోవ డానికి రైల్వేలు తీసుకుంటున్న వివిధ చర్యలను సమీక్షించారు. వివిధ డిపోలలో రుతుపవనాల సంసిద్ధత కోసం చేసిన నిల్వల స్థితిని ఆయన సమీక్షించారు. వివిధ ప్రదేశాలలో తగినంత నిల్వలను మోహరించాలని అధికారులను ఆదేశించారు.తుఫాను మార్గాన్ని నిశితంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలతో సన్నిహితంగా వ్యవహరించి, ట్రాక్, రైలు కార్యకలాపాల భద్రతను నిర్ధారించడానికి ఈ విభాగంలో రైల్వే ప్రభావిత ట్యాంకుల స్థానాన్ని పర్యవేక్షించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభావితమయ్యే విభాగాలలో ట్రాక్‌లపై పెట్రోలింగ్ ఉండేలా చూడాలని కూడా ఆయన ఆదేశించారు. వాస్తవ సమయ సమాచారాన్ని పొందడానికి అన్ని వంతెనలు, ప్రదేశాలలో స్టేషనరీ వాచ్‌మెన్‌లను కూడా నియమించాలని తెలిపారు. జనరల్ మేనేజర్ సిబ్బందికి "ఎంప్లాయీ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డు గ్రహీతలలో స్టేషన్ మాస్టర్స్, లోకో పైలట్లు, పాయింట్స్ మ్యాన్, కీ మ్యాన్ వంటి వంటి వివిధ కేటగిరి లకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారు. ఈ అవార్డులు ఇతర ఉద్యోగులను మరింత అప్రమత్తంగా ఉండటానికి, రైలు కార్యకలాపాలలో సురక్షితంగా ఉండేలా నిజాయితీగా పనిచేయడానికి ప్రేరేపిస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిని కలిసిన కొలనువాడ పెద్ద కృష్ణంరాజు, విశ్వనాథరాజు

### ఆలయ ప్రారంభోత్సవానికి వస్తానని హామీ ఇచ్చిన స్వామీజీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీ వెంకట రమణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన ఆలయ ప్రారంభోత్సవానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిని మంగళవారం ఆహ్వానించారు. శ్రీ వెంకట రమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అలంపురం పశ్చిమగోదావరి జిల్లా, కొలనువాడ పెద్ద కృష్ణంరాజు తోపాటు తెలుగు సార్వస్వత పరిషత్ తెలంగాణ శాఖ అధ్యక్షులు విశ్వనాథ రాజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన స్వామీజీ ఆలయ నిర్మాణానికి వస్తానని హామీ ఇచ్చారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి స్పష్టం చేశారు.

# మాదిగల కోసమే కాదు... మానవ హక్కులు కోసం పని చేసేది 'ఎమ్మార్పీఎస్'

### నవంబర్ 1న జరిగే దళిత ఆత్మగౌరవ ప్రదర్శనను జయప్రదం చేయండి : -పద్మశ్రీ మందకృష్ణ మాదిగ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మాదిగల కోసమే కాదు... మానవ హక్కులు కోసం పని చేసేది ఎమ్మార్పీఎస్ అని ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీ హైదరాబాద్ లో జరగబోయే 'దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన' లో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగ ళవారం మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయిపై దాడి జరిగితే సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని, పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. ఇలాంటి రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహు ల్ పై నేష నల్ హెరాల్డ్ కేసులు అయినప్పు డు దేశవ్యా ప్తంగా నిరసనలకు పిలుపుని చ్చిన కాంగ్రెస్ పార్టీ, జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. నవంబర్ లో తలపెట్టిన 'దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన' కార్యక్రమం బషీర్ బాగ్ లోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుంచి సెక్రటేరియట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ దాడిని వ్యతిరేకిం చారని, ఈ దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించాలని, మా ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం, ఎంతటి ఉద్యమ మైన చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కులు, జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, వీ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, బచ్చలకూర స్వామి, సలోమి, రాసమల్ల యాదగిరి, బత్తిని శివ, ముత్తిపాక శ్రీనివాస్ సిలివేరు శీను, బండారి సాయి, కోరిపాక అంజి, మందుల శ్రీధర్,బాల నరసింహ,పరశు రాం, కృష్ణ, పిఏ సీను, నర్సిం గ్ రావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్‌ను కలిసిన జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తరపున శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి మఠం కందిమల్లయ్య పల్లెలో జరిగే సమావేశంలో నిమిత్తం మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవాంచ మురళి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, కార్యవర్గ సభ్యులు సుంకోజు భిక్షంచారి, సలహాదారులు కొంపోజు నరహరిలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపైచర్చించి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సంయుక్త కమీసనర్ చంద్రశేఖర్ ఆజాద్‌కు వినతి పత్రం అందజేశారు.

# కోటి దీపోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా కోటి దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు పూర్ణ కుంభముతో కూన శ్రీశైలం గౌడ్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో గాజులరామారంలో కోటి దీపోత్సవం చాలా ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు. ఈ దైవ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి వారి యొక్క భక్తిని చాటుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నకులేశ్వరి దేవి సిద్ధిపేట నిర్వాహకులు నందు పంతులు వారి మిత్రబృందం యువజన కాంగ్రెస్



నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, ప్రభు గౌడ్, దుగ్యాల ప్రసాద్, కూన రాఘవేంద్ర గౌడ్, రవి, వాస శ్రీనివాస్ గుప్తా, బిల్లా, భరత్, చిలుక, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివారు కాలనీల్లో బైక్ పై తిరిగి సమస్యలు తెలుసుకున్న మధు యాష్కి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో మంగళవారం పర్యటించిన టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్ శివారు కాలనీ అయిన బృందావన్ మీడోస్ కాలనీ అధ్యక్షుడు పొనుగుపాటి శశికాంత్ బుల్లెట్ పై వీధులు తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న గుంతల రోడ్లు, బురద రోడ్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. డ్రైనేజీ, ప్రధాన రహదారుల పరిస్థితిని గమనించి రానున్న వర్షాకాలం నాటికి శివారు కాలనీల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీలలో పర్యటించిన మదు యాష్కి గౌడ్

## సౌభాగ్యనగర్ కాలనీలో సిసి కెమెరాల ప్రారంభం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలు అయిన సౌభాగ్యనగర్, బృందావన్‌మెడోస్, ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్, జక్కిడి రామస్వామికాలనీ, శ్రీనివాస కాలనీలలో మంగళవారం టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. గతంలో రేవంత్‌రెడ్డి ఎంపిగా ఉన్న సమయంలో విడుదల చేసిన నిధులతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కాలనీ వాసులతో కలిసి మదు యాష్కి ప్రారంభించారు. శివారు కాలనీలకు ఉన్న ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యను శివారు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు యాష్కి దృష్టికి తీసుకువచ్చారు. శివారు కాలనీల సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మధు యాష్కి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌రెడ్డి, విద్యారెడ్డి, సరస్వతి, వినయ్‌పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు నందకిషోర్, బృందావన్‌మెడోస్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, వేణు, క్రిస్టల్ విల్లాస్ అధ్యక్షులు సత్యనారాయణ, గాయత్రినగర్ కాలనీ ప్రతినిధి భావన శ్రీనివాస్, గాయత్రినగర్ ఫేస్ - 1 అధ్యక్షులు విజయ్‌కుమార్, గాయత్రినగర్ ఫేస్ -2 అధ్యక్షులు చందునాయక్, ఫేస్-3 అధ్యక్షులు రాజునాయక్, శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, వెంకటేశ్వర కాలనీ నాయకులు క్రిష్ణ, రాంబాబు, భవానిఎన్‌క్లేవ్ అధ్యక్షులు ప్రశాంత్, మహాలక్ష్మి కాలనీ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ లో ఉన్న ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కారానికి కృషి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఐఏఎస్, డా. సర్వే సంగీత సత్య నారాయణ ను కలిసి 104 సర్వీస్ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు నాన్ నోటి ఫైడ్ వేకెన్సీ లలో వెంటనే మెర్జ్ చేసి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందిస్తూ ఒక కమిటీ వేసి నూతన ప్లేస్ లలో మెర్జ్ చేయడానికి కౌన్సిలింగ్ ద్వారా నవంబర్ మొదటి వారం లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.డైరెక్టర్ ఆఫ్ హెల్త్ లో అధికారులను కలిసి ఫార్మసీ ఆఫీసర్స్ కు అన్ని జోన్స్ లలో ఏరైజ్ అయిన వేకెన్సీ లలో వెంటనే ప్రమోషన్ లు ఇవ్వాలని కోరామన్నారు.ప్లానింగ్ సెక్షన్ లో అధికారులను కలిసి ప్రతీ 24 గం. ల పీహెచ్సి లలో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ అలాగే ప్రతీ పీహెచ్సీ లలో ఇద్దరు ఫార్మసీ ఆఫీసర్స్ ఇచ్చుటకు అధికారులు స్పందిస్తూ తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారన్నారు.రెండేళ్ల క్రితం అపోయింట్మెంట్ అయిన ఫార్మసీ ఆఫీసర్స్ కు ప్రొబేషన్ డిక్లరేషన్ మరియు సర్వీస్ వెంటనే ఇవ్వాలని వివరించామన్నారు. నేడు హెల్త్ మినిస్టర్ , ప్రిన్సిపల్ సెక్రటరీలు హెచ్ఎం, ఎఫ్ డబ్ల్యూ , జిఏడి లను కలిసి రిప్రజెంటేషన్ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్,స్టేట్ కోశాది కారి గౌలుసం యాదయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు క ఏ. వి. శ్రీహరి, కార్యదర్శి యస్. ఆనంద్ కుమార్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దేవం భట్ల ప్రకాష్ రావు, యం. వెంకట రమణ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ జి. పుల్లయ్య, 104 ఫార్మసీ నాయకులు పి. శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్ సత్కరించిన బీజేపీ నేత తాత రవి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రచారం నిర్వహించారు. యూసుఫ్ గూడ లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి, యూసుఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు తాత రవి ఎంపీ ఈటల రాజేందర్ ఘనంగా సత్కరించి ఆయన వెంట నడిచారు. బీజేపీ గెలుపు కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, యూసుఫ్ గూడ లో మెజార్టీ తెస్తామని తాత రవి తెలిపారు.



# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి : కె.యం. ప్రతాప్



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ ను మంగళవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ కలిసి ట్రాఫిక్ జామ్ ను నివారించడానికి ప్రత్యామ్నాయ రోడ్డును వెంటనే ఏర్పాటు చేసి, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల్లోని మెయిన్ రోడ్ (పాత గ్రీన్ హోటల్ భవనం) నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామ్ తో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, సుమారు రెండు లక్షల మంది ప్రజలు, రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారని తెలిపారు. ఈ ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. అలాగే విమానపురి కాలనీలో సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలని, అంతేకాకుండా కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంలో విమానపురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధుల అవినీతి ఆక్రమాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు బస్తీ నిద్ర- గడ్డం శ్రీనివాస్ యాదవ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే,బేగం బజార్ డివిజన్ కార్పొరేట్లతోపాటు నియోజకవర్గంకు చెందిన కార్పొరేటర్లు డ్రైనేజీ,విద్యుత్,రోడ్లువంటి స్థానిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తూ రాజభోగంను అనుభవిస్తున్నారని,వీరి అవినీతి,ఆక్రమాలు,దోపిడి గురించి,నియోజకవర్గం ప్రజలకు వివరించి, వారిలో తగిన చైతన్యం తీసుకువచ్చేందుకే గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ తరపున బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గౌలిగూడలోని శ్రీ విఠోబా రుక్మిణి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రత్యేకంగా తన అనుచరులతోకల్సి బస్తీ నిద్ర పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంకు చెందిన ఏమ్మెల్యే,బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్లు ,స్థానికులు ఇండ్లను నిర్మించుకునేవారినుంచి, వారి ప్రధాన అనుచరులద్వారా బలవంతంగా డబ్బులు వసూలు చేసుకోవడమేగాక,ప్రభుత్వ స్థలాలు,దేవాదాయ స్థలాలను కబ్జాకు పాల్పడుతూ,నియోజకవర్గంలో స్థానిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోక గాలికివదిలివేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏన్నికల సమయంలో బస్తీల్లో తిరిగి,ఓట్లను అభ్యర్థించి,గెలిచిన తర్వాత బస్తీ సమస్యలనుమాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించి, అవినీతి,ఆక్రమాలకు పాల్పడుతున్నారని,వీరి పాలనపై తాను ప్రత్యేకంగా తన ఫౌండేషన్ తరపున బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టి, ప్రజల్లోకి వెళ్ళి బస్తీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, బస్తీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరిస్తానన్నారు. స్థానిక ఏమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్లు గోషామహల్ నియోజకవర్గంను అనాథగా మార్చారని,స్థానిక ప్రజలు బస్తీ సమస్యలను పరిష్కరించుకునేందుకు దారుసలాంలోని మజ్లీస్ పార్టీ కార్యాలయానికివెళ్ళి,స్థానిక ఏం.పి.కి మొరపెట్టుకునేదుస్థితి నెలకుందని, మజ్లీస్ పార్టీ నేతలు సైతం ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువస్తున్నట్లు,అందుకుగాను తాను హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీచేసి ఓడిపోయినందున, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే బస్తీ నిద్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఏమ్మెల్యే గుడిని దోచుకుంటేనే, బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్‌మాత్రం ఏకంగా గుడి లింగాన్నిసైతం దోచుకుని,వారి కుటుంబాలు అంతా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుందని, వీరి అవినీతి,ఆక్రమాలను,దోపిడికి అడ్డుకట్ట వేసేందుకు తనవంతు బాధ్యతగా పోరాటం చేసేందుకే బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ తరపున నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ,నియోజకవర్గంకు చెందిన నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు తన కళాశాలలో ఉచితంగా ప్రవేశంను కల్పించానని,ఉన్నత విద్యను అందించానని, జాబ్ మేళాను నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. బస్తీ నిద్ర కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడించి, ఈకార్యక్రమంకోసం ప్రత్యేకంగా ఓ చైతన్య రథాన్ని తయారుచేసుకుని,డివిజన్ల వారిగా బస్తీల్లోకివెళ్ళి బస్తీ నిద్ర కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపట్టేందుకు తగిన షెడ్యూల్‌ను ప్రకటిస్తానన్నారు. తాను ఈరోజు శ్రీవిఠోబా -రుక్మిణి దేవాలయంనుంచి బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టేందుకు ఓ సెంటిమెంట్ ఉందని, గతంలో ఇక్కడినుంచే పలువురు ఏమ్మెల్యేలు ఏన్నికల్లో నామినేషన్ వేసేటపుడు,పోరాట కార్యక్రమాలు ప్రారంభించేముందు ఇక్కడి దేవాలయంనుంచే ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో జి.జి.ఎఫ్. ప్రతినిధులు ఎస్. మహేష్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, జగదీష్ గుప్తా,దిగంబర్,మేఘ్యా నాయక్,అమర్,మహేష్ గౌడ్,సన్నీ,బద్రీ,రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలుబంకు కార్మికుడికి రోబోటిక్ కిడ్నీ మార్పిడి

- కామినేనిలో తొలిసారి ఈ తరహా శాస్త్ర చికిత్స
- రోబోతో ప్రపంచంలో ఇదే మొదటి కిడ్నీ మార్పిడి

హైదరాబాద్, అక్టోబర్ 28, 2025: రంగారెడ్డి ఓ సాధారణ పెట్రోలుబంకు కార్మికుడు. అతడి వయసు 45 ఏళ్లు. అయితే, అధిక రక్తపోటు (బీపీ) ఉన్న విషయాన్ని సరిగా గమనించుకోలేదు. గుర్తిం చేసరికే రెండు కిడ్నీలు పాడైపోయాయి. కొన్నాళ్లుగా డయాలసిస్ చేయించుకుంటూ కిడ్నీ మార్పిడి కోసం ప్రయత్నించాడు. కుటుంబసభ్యుల లో ఎవరిదీ సరిపోకపోవడంతో జీవన్‌దాన్ లో పేరు నమోదుచేయించుకున్నాడు. అందులో కిడ్నీ అందుబాటులోకి రావడంతో ఎల్బీనగర్లోని కామి నేని ఆస్పత్రిలో మార్పిడి శస్త్రచి కిత్స చేయించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాల ను లిఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ట్రాన్స్ప్లాంట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ వి. సూర్యప్రకాష్ తెలిపారు. అధిక రక్తపోటు కారణంగా రెండు కిడ్నీలూ పాడయ్యాయి. దీర్ఘకాల కిడ్నీవ్యాధితో బాధపడుతున్న అతడికి మార్పిడి తప్పనిసరి అయ్యింది. జీవన్దాన్లో కిడ్నీ దొరకడంతో కామినేని ఆస్పత్రిలో అతడికి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయిం చాం.అయితే, సాధారణ శస్త్రచికిత్స లో అయితే పెద్ద కోత పెట్టాల్సి రావడం, ఇతర సమస్యలు ఉంటాయని.. సీఎంఆర్ సర్జికల్ రోబోతో అతడికి కిడ్నీ మార్పిడి చేయాలన్న నిర్ణయానికి వచ్చాం. కామినేని ఆస్పత్రిలో రోబోటిక్ పద్ధతిలో కిడ్నీమార్పిడి చేయడం ఇదే మొదటిసారి. అంతేకాదు.. సీఎంఆర్ రోబోతో ఈ శస్త్రచికిత్స చేయడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. దీన్ని విజయవంతంగా నిర్వహి ంచాం.రోబోటిక్ పద్ధతి వల్ల




చాలా ఉపయోగాలు ఉన్నాయి. చాలా చిన్న కోత, కణజాలాలకు నష్టం తక్కువ ఉండడం, రక్తస్రావం కూడా అతి తక్కువ ఉండడం లాంటి ప్రయోజనాలుంటాయి. పైపెచ్చు కచ్చితత్వం నూటికి నూరుశాతం ఉంటుంది. రోబోటిక్ ఆర్మ్ను ఎప్పటికప్పుడు స్టెరిలైజ్ చేయడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉండదు. నొప్పి చాలా తక్కువ ఉండడంతో ఆస్పత్రిలో ఎక్కువ కాలం ఉండక్కర్లేదు, వేగంగా కోలుకుని తమ పనులు చేసుకోవచ్చు. ఊబకాయం ఉన్నవారికి ఇది మరింత సానుకూలం.

# బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవదానం చేసిన కుటుంబ సభ్యులు



మియాపూర్,మేజర్ న్యూస్ : - ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ జరిగి అవయవాలు దానం చేసిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఏస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జేపీ నగర్ కు చెందిన సామల పాపిరెడ్డి బిహెచ్ఈఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సామల లత, కుమారుడు నీరజ్ రెడ్డి, కుమార్తె కీర్తన లు ఉన్నారు. అయితే ఈ నెల 25న శనివారం జేపీ నగర్ నుంచి సాధన స్కూల్ మీదుగా కంపెనీ కి హోండా యాక్టివా (%ూ 15 జుఖ% 1346) వెళ్తున్న సందర్భంగా స్కూల్ ముందు రాగానే నల్లగండ్ల నుంచి అప్పాచ్చి బైక్ (%చీ 07 దీ౨% 5172) వచ్చి వెనకాల నుంచి ఢీ కొట్టింది. దీంతో హోండా యాక్టివా పై ఉన్న పాపి రెడ్డి ఎగిరి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలతో పాటు చేతికి, కాలికి దెబ్బలు తగిలాయి. వెంటనే స్థానికులు దగ్గరలో ఉన్న సిటిజెన్ హాస్పిటల్ కు తరలించారు. రెండు రోజులు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైదులు ధ్రువీకరించారు.ఈ మేరకు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఏస్ ఐ ఆంజనేయులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెప్పటారు.

**అవయవాలు దానం....** రోడ్డు ప్రమాదంలో గాయలై బ్రెయిన్ డెడ్ అయిన పాపి రెడ్డి అవయవాలు దానం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకోవడంతో వైద్యులకు తెలియజేసారు.తాను మరణించి మరో నలుగురికి పునర్జన్మ ఇచ్చారని వైద్యులు,తెల్లాపూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బాధితులకు కనిపించే ప్రత్యక్ష దైవమే పోలీస్

## -మల్కాజిగిరి అదనపు డిజిపి ఎన్.వెంకటరమణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బాధితులకు కనిపించే ప్రత్యక్షదైవమే పోలీస్ అని మల్కాజిగిరి అదనపు డిజిపి ఎన్. వెంకట రమణ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్క రించుకు ని మంగళవారం మల్కాజిగిరి పోలీసుల ఆధ్వర్యంలో ఆనంద్‌బాగ్ కమ్యూనిటీ హాల్ లో 'ఫెల్ట్ నీడ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజల అవస రాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నా రు. సేవకు ప్రతీక పోలీసులు అని, కమ్యూ నిటీ పోలీస్ భాగస్వా మ్యాలను బలోపేతం చేయడానికి, స్థానిక సమస్యలను పరిష్కరిం చడానికి 'ఫెల్ట్ నీడ్' కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు చెప్పారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు, నివాసితులతో కలిసి పోలీసు శాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో ప్రజల కోసం ప్రాణాలు లెక్కచేయకుండా పని చేయ డమే పోలీస్ గొప్పతనమన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర మరువలేనిదన్నారు. నేటి సమాజంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ న్యాయం వైపే నడుస్తుందని ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోమల్కాజిగిరి ఎస్‌హెచ్ఓ బి.సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ బి. నరసింహ, ఆనంద్‌బాగ్ వెల్ఫేర్ అసోసియే షన్ సభ్యులు పి.మురళీ కృష్ణ, సురేష్ కుమా ర్, రామలింగేశ్వర్‌రావు, బీజేపీ సీనియర్ నేత ప్రియతం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ కో చైర్మన్

# బాధ్యతల నుంచి తప్పుకున్న



డి .రాజారాం యాదవ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాజ్యాంగ సవరణ చేయాలనే డిమాండ్ తో బీసీ జేఏసీగా ఏర్పడి, రాష్ట్ర బంద్ పిలుపుతో మీ ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలుసు. బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు.. కనీవిని ఎరగని విధంగా పల్లె నుంచి పట్నం దాకా విజయవంతమైంది. పార్టీలతోపాటు బీసీ వర్గాలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన తెలిపాయి. అదే సందర్భంలో మీడియా మిత్రులతోపాటు అనేకమంది కుల, బీసీ సంఘాల నాయకులు అనేక ప్రశ్నలు లేవనెత్తారు. "రాజ్యాంగ సవరణ చేయించాల్సిన కాంగ్రెస్, చేయాల్సిన భారతీయ జనతా పార్టీ బంద్ లో పాల్గొంటే.. మరి పోరాటం ఎవరి మీద?". శత్రువు ఎవరో గుర్తించకుండా యుద్ధం చేస్తే విజయం అసాధ్యం అన్నది నా అభిప్రాయం. బంద్ లో పాల్గొని మేము పవిత్రమై పోయామని ఇటు కాంగ్రెస్ అటు బిజెపిలు ఉద్యమాన్ని దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయి. బీసీల విస్తృత ప్రయోజనాల కోసం ఆరుగురు సభ్యులతో ఏర్పడిన బీసీ జేఏసీ కమిటీలో నేను కో చైర్మన్ గా ఉన్నాను. మరి.. బీసీల ప్రయోజనాలు నెరవేరే దిశగా నిర్ణయాలు లేనప్పుడు బీసీ జేఏసీలో కొనసాగడం అనవసరం అనే నిర్ణయానికి వచ్చాను. అందుకే బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ కో చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. బంద్ తర్వాత మొదటిసారి హైదరాబాద్ కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్లో 2 గంటలపాటు జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ముందు నేను కొన్ని ప్రతిపాదనలు పెట్టాను. 1. బీసీలకు కాంగ్రెస్, బిజెపిలను రాజకీయ శత్రువులుగా ప్రకటించాలి. 2. బీసీల రిజర్వేషన్ల రాజ్యాంగ సవరణ బిల్లును రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి, బిల్లు పాస్ అయ్యే బాధ్యత ప్రధాని మోడీ తీసుకోవాలి. 3. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీతోపాటు జిల్లా స్థాయిలోనూ పూర్తిస్థాయి కమిటీలు వేయాలి. ఈ మూడు ప్రతిపాదనలపై స్పష్టత ఇవ్వకుండానే, రాజకీయ అస్పష్టతతోనే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించడం జరిగింది. ఒక రాజకీయ విధానపరమైన స్పష్టత లేకుండా ముందుకు వెళితే అనుకున్న లక్ష్యం సాధించలేమన్నది నా అభిప్రాయం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి అందరికీ తెలుసు. బిల్లు, ఆర్డినెన్స్, జీవోల పేరుతో ఏ రకంగా న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టిందో మనం చూసాం. సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని గత ఏడాదిన్నరగా బీసీ జనసభగా అనేక పోరాటాలు చేసాం. ప్రెస్ మీట్ లు, రౌండ్ టేబుల్ సమావేశాలు, అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మెరుపు ధర్నాలు, సెక్రటేరియట్ ముట్టడి, బీసీల మహాధర్నా, బీసీల సత్యాగ్రహ, దీక్ష ఆమరణ నిరాహార దీక్షలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చాం. రాజ్యాంగ సవరణ ఒక్కటే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామరక్ష. దానికోసం బీసీ జనసభగా ఎలాంటి పోరాటాలకైనా

సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. రాజ్యాంగ సవరణ చేయించాల్సిన కాంగ్రెస్, చేయాల్సిన భారతీయ జనతా పార్టీ పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనని ఎవరూ చూడటం లేదని భావించినట్టుగానే కపట నాటకం ఆడుతున్నాయి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి బిసి రిజర్వేషన్ల రక్షణ కోసం రాజ్యాంగ సవరణ చేసేంతవరకు బీసీ జనసభ రాజీలేని పోరాటం చేస్తుందని ప్రకటిస్తున్నాను. తెలంగాణ ఉద్యమ తరహాలో రాజ్యాంగ సవరణ కోసం ఇటు కాంగ్రెస్ అటు బిజెపి ఎంపీలు రాజీనామా చేసేలా ఒత్తిడి తీసుకొస్తాం. దీనికోసం భవిష్యత్తులో గ్రామస్థాయి వరకు ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు.

# దేశభక్తి గీతాల ఆలాపన





హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసు సంస్మరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాచకొండ కమిషనరేట్ పోలీస్ బ్యాండ్ ఎల్బీనగర్ ఎక్స్ రోడ్లో దేశభక్తి గీతాలను ఆలపించారు.

# ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం 2025

## - వెంటనే చికిత్స చేస్తే పక్షవాతం శాశ్వతం కాదు - ముందు జాగ్రత్తలతో బ్రెయిన్ స్ట్రోక్‌ను నిరోధించవచ్చు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 29 ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం 2025ను ప్రపంచవ్యాప్తంగా పాటించనున్నారు. స్ట్రోక్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం, ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందడం వంటి అంశాలపై దృష్టి సారించేందుకు ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈసారి థీమ్ "ప్రతి నిమిషం లెక్కలోకి తీసుకోండి". స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రతి నిమిషం ఎంతో విలువైనది కాబట్టి, లక్షణాలను వెంటనే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో ఈ థీమ్ గుర్తు చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాలలో స్ట్రోక్ ఒకటి. భారతదేశంలో కూడా ఇది మరణాలు మరియు వికలాంగతకు ప్రధాన కారణంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందిలో సుమారు 262 మందికి, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందిలో 424 మందికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు అంచనా వేయబడింది.

మెదడుకు రక్త సరఫరా తగ్గినప్పుడు లేదా అంతర్లీన ప్రమాద కారకాల కారణంగా రక్త నాళాలు లీక్ అయినప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, ధూమపానం, మద్యం, ఊబకాయం, గుండె సమస్యలు జన్యుశాస్త్రం సాధారణ ప్రమాద కారకాలలో ఉన్నాయి. సాధారణ లక్షణాలు ఆకస్మిక అవయవాల బలహీనత, ముఖం వాలిపోవడం, మాట్లాడటంలో ఇబ్బంది, అసమతుల్యత, వాంతులు లేదా ఆకస్మిక స్పృహ కోల్పోవడం. ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరు స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. జీవితం ఎంతో విలువైనది, కాబట్టి జాగ్రత్తగా ఉండండి, స్ట్రోక్ దాన్ని మీ నుండి దూరం చేయనివ్వకండి. ఎవరికైనా అకస్మాత్తుగా ముఖం వంగిపోవడం, చేతికి బలహీనత రావడం లేదా మాట్లాడటంలో ఇబ్బంది కలిగితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లండని హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ లో క్లినికల్ డైరెక్టర్, అకాడెమిక్స్ హెడ్ సీనియర్ కన్సల్టెంట్ – న్యూరాలజిస్ట్ డాక్టర్ ఉమేష్ టి తెలిపారు.

హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్‌కు చెందిన సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కైలాస్ మిర్చే, మాట్లాడుతూ, అన్ని స్ట్రోకులు ఒక్కసారిగా తీవ్రమైన లక్షణాలతో కనిపించవని, చాలాసార్లు చిన్న చిన్న రక్తగడ్డల వల్ల నిశ్శబ్దంగా స్ట్రోకులు వస్తాయని చెప్పారు . వీటివల్ల కాలక్రమంలో జ్ఞాపకశక్తి తగ్గడం, అభిజ్ఞా క్షీణత, నెమ్మదిగా కదలికలు, తలనొప్పి, తిమ్మిరి లేదా నడకలో అసమతుల్యత వంటి సమస్యలు వస్తాయని వివరించారు. "ఇలాంటి నిశ్శబ్ద స్ట్రోకులు సాధారణ స్కాన్‌ల ద్వారానే గుర్తించగలము. చిన్న సంకేతాలను గుర్తించడం, క్రమం తప్పకుండా తనిఖీలు చేయించడం దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో చాలా ముఖ్యం" అని డాక్టర్ కైలాస్ మిర్చే సూచించారు.




స్ట్రోక్‌లో ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స చాలా కీలకం. చాలా మంది రోగులు అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని చిన్న ట్రామా సెంటర్లు లేదా సౌకర్యాలు తక్కువగా ఉన్న ఆసుపత్రులను వెళ్ళి విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. స్ట్రోక్ చికిత్సకు న్యూరాలజిస్టులు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులు, పునరావాస నిపుణులు కలిసి పనిచేసే మల్టీస్పెషాలిటీ విధానం అవసరం. ఈ సమన్వయంతోనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో ఉన్న ఎన్ఎబిహెచ్ గుర్తింపు పొందిన అడ్వాన్స్‌డ్ స్ట్రోక్ సెంటర్ ద్వారా, రోగులకు వేగవంతమైన చికిత్స అందించబడుతోంది. క్లాట్-బస్టింగ్ థెరపీ (థ్రోంబోలిసిస్), థ్రోంబెక్టమీ, స్టెంటింగ్, న్యూరో-రిహాబిలిటేషన్ వంటి సమగ్ర స్ట్రోక్ సేవలు అందుబాటులో ఉన్నాయి. "ప్రతి నిమిషం ఎంతో విలువైనది. సమయాన్ని వృథా చేయకుండా సమన్వయంతో కూడిన, నిపుణుల బృందం కలసి పనిచేస్తేనే రోగి త్వరగా కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది," అని కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ క్లినికల్ డైరెక్టర్ మరియు న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్ కె జైస్వాల్ తెలిపారు.

స్ట్రోక్ వచ్చిన తర్వాత మొదటి నాలుగు గంటలు "గోల్డెన్ విండో" అని వైద్యులు చెబుతున్నారు. ఈ సమయం మెదడు పనితీరును కాపాడటంలో, శాశ్వత వైకల్యాన్ని నివారించడంలో చాలా కీలకం. ఈ నాలుగు గంటల్లోనే క్లాట్-బస్టింగ్ (థ్రోంబోలిటిక్) చికిత్స లేదా మెకానికల్ థ్రోంబెక్టమీ చేయడం ద్వారా రక్తప్రవాహం తిరిగి సాధ్యమవుతుంది, మెదడు నష్టం తగ్గుతుంది. కానీ ఈ సమయాన్ని మిస్ చేస్తే, తిరిగి కోలుకోలేని మెదడు గాయం జరగే ప్రమాదం ఉంటుంది. అందుకే స్ట్రోక్ లక్షణాలు గమనించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం చాలా ముఖ్యం ౦ ఈ నాలుగు గంటలలోనే చికిత్స ప్రారంభమైతే పూర్తి కోలుకోవడం మరియు జీవితాంతం వైకల్యం మధ్య తేడా ఏర్పడుతుంది. నివారణ చర్యలు చాలా ముఖ్యమైనవి. 40 ఏళ్లు దాటిన వారు, లేదా 30 ఏళ్లు పైబడిన వయసులో ధూమపానం చేసే వారు, మద్యం సేవించే వారు తమ రక్తపోటు, చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంతో అవసరం. ఎలాంటి అసాధారణ ఫలితాలు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. కరోటిడ్ డాప్లర్ స్కాన్ వంటి ఆధునిక పరీక్షల ద్వారా రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం ముందుగానే గుర్తించవచ్చు. ఇలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల పెద్ద స్ట్రోక్‌లు తలెత్తకుండా నివారించవచ్చు.సమయానికి చికిత్స అందితే ప్రాణాలు కాపాడుకోవచ్చు. స్ట్రోక్ అనుమానం వచ్చిన వెంటనే ప్రతి నిమిషం విలువైనదే. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి, మెదడు స్కాన్ చేయించటం, రక్తం గడ్డకట్టే మందులు ఇవ్వటం లేదా స్టెంట్ విధానం చేయడం వంటివి శాశ్వత వైకల్యాన్ని నివారించగలవు. కనిపించే స్ట్రోక్‌లు కానీ, నిశ్శబ్దంగా జరిగే స్ట్రోక్‌లు కానీ %–% వీటిని నివారించాలంటే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం.

# రబీ సీజన్‌లో బంగాళాదుంప పంట రక్షణకు శాస్త్రీయ మార్గదర్శకాలు - ధానుకా నిపుణుల సూచనలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: రబీ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ఉన్న బంగాళాదుంప రైతులు తమ పొలాలను విత్తనానికి సిద్ధం చేస్తున్నారు. బంగాళాదుంపలు అధిక విలువ కలిగిన నగదు పంటగా ఉండటంతో విత్తడం నుండి కోత వరకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. అయితే, మారుతున్న వాతావరణ పరిస్థితులు వ్యాధులు, కీటకాల దాడులు దిగుబడిపై, కంద నాణ్యతపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. ఆరోగ్యకరమైన మరియు లాభదాయకమైన పంట కోసము, ధానుకా అగ్రిటెక్ రైతులు శాస్త్రీయ పద్ధతులలో పంట నిర్వహణ, రక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తోంది.సరైన విత్తన పద్ధతులు బలమైన, వ్యాధి రహిత పంట కోసం రైతులు ఎల్లప్పుడూ ధృవీకరించ బడిన వ్యాధి రహిత విత్తన కందలను ఉపయోగించాలి. మంచి మొలకలు రావడానికి ఆరోగ్యకరమైన, మధ్య పరిమాణంలో ఉన్న కందలను ఎంచుకోవాలి. ప్రాంతం, ఉష్ణోగ్రతను బట్టి సరైన విత్తన సమయం అక్టోబర్ మధ్య నుండి నవంబర్ మధ్య వరకు ఉంటుంది. నేల సడలిన, నీరు సులభంగా వడిచే మరియు జీవపదార్థం అధికంగా ఉండాలి. నీటి నిల్వని నివారించడానికి లోతుగా దున్నడం, సరైన లెవెలింగ్ చాలా ముఖ్యం. ఇది కంద కుళ్ళిపోకుండా సహాయపడు తుంది. మొక్కల మధ్య 20%–%25 సెం.మీ. మరియు వరుసల మధ్య 60 సెం.మీ. దూరం ఉంచడం వలన మొక్కలకు సరైన గాలి ప్రసరణ, పెరుగుదల లభిస్తుంది. పంటను వ్యాధుల నుండి రక్షించడం

ఆరోగ్యకరమైన విత్తనం ఒక ఆరోగ్యకరమైన పంట, పంటకోతకు పునాది వంటిది. విత్తన దశలోనే వచ్చే వ్యాధులు (బ్లాక్ స్కర్ఫ్ మరియు స్కాబ్) వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు సమర్థవంతమైన విత్తన చికిత్సా పద్ధతులు తప్పనిసరిగా అనుసరించాలి.బంగాళాదుంప పంటకు ఉన్న అతిపెద్ద ముప్పు ఎర్లీ, లేట్ బ్లైట్ ఇవి తేమ, చల్లని పరిస్థితుల్లో వేగంగా వ్యాపించే శిలీంధ్ర వ్యాధులు. ఇవి దిగుబడి, నాణ్యత రెండింటినీ తగ్గిస్తాయి.ఈ వ్యాధుల నుండి పంటను రక్షించడానికి మొలకల తరువాతే నిరోధక ఫంగిసైడ్‌ల పిచికారీలు ప్రారంభించి, నిపుణుల సలహా ప్రకారం పునరావృతం చేయాలి. సిస్టమిక్, కాంటాక్ట్ ఫంగిసైడ్‌ల మిశ్రమం ఉపయోగించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టి, దీర్ఘకాల రక్షణను పొందవచ్చు.విత్తనాల చికిత్స కోసం థయోఫినేట్ మెథైల్ 38% ౦ కసుగామైసిన్ 2.21%, అలాగే ఆకులపై పిచికారీల కోసం అమిసల్బ్రోమ్ 20% ఎస్‌సి, మ్యాంకోజెబ్ 75% డబ్ల్యూపీ, కార్బెండాజిమ్ 12%౦ మ్యాంకోజెబ్ 63% డబ్ల్యూపీ వంటి శిలీంధ్రనాశక మందులు (ఫంగిసైడ్లు) బంగాళాదుంప పంటలో ప్రధాన శిలీంధ్ర వ్యాధులను నియంత్రించడానికి అత్యంత ప్రభావవంతమైనవిగా సిఫార్సు చేయబడుతున్నాయి.అమిసల్బ్రోమ్ లేట్ బ్లైట్ అనే వ్యాధి నుంచి బలమైన రక్షణను అందిస్తుంది. మ్యాంకోజెబ్ విస్తృత శ్రేణి శిలీంధ్రాలపై పనిచేసే కాంటాక్ట్ ఫంగిసైడ్‌గా ఉండి, శిలీంధ్ర స్పోర్లు (మొక్కజొన్న కణాలు) మొలకెత్తకుండా నిరోధిస్తుంది. కార్బెండాజిమ్%–%మ్యాంకోజెబ్ మిశ్రమం విత్తన, నేల ద్వారా వచ్చే శిలీంధ్ర వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించి, ఆరోగ్యకరమైన పంట స్థాపనకు తోడ్పడుతుంది.నియమితంగా, సమయానికి శిలీంధ్రనాశక మందుల పిచికారీ చేయడం, పొల పరిశుభ్రతను పాటించడం, పంటల మార్పిడి (క్రాప్ రోటేషన్) చేపట్టడం ద్వారా వ్యాధుల ప్రబలతను గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విధంగా పంట ఉత్పాదకతను కాపాడుకుని, ఆరోగ్యకరమైన, అధిక దిగుబడి పొందవచ్చు.తేమ, పోషకాల నిర్వహణ కందాల ఆరోగ్యకరమైన పెరుగుదలకు సమాన తేమ చాలా ముఖ్యం. నీరు నిల్వ కాకుండా సరైన డ్రైనేజ్ ఉండాలి. సమాన తేమ కోసం స్ప్రింక్లర్ లేదా డ్రిప్ సిస్టమ్‌ను అనుసరించాలి. నత్రజని (%చీ%), ఫాస్ఫరస్ (%ూ%), పొటాష్ (%ఖ%) వంటి సమతుల ఎరువులు, సేంద్రియ ఎరువులు సరియైన మోతాదులో ఇవ్వడం వల్ల మొక్కల పెరుగుదల బలంగా, కందాల నాణ్యత మెరుగ్గా ఉంటుంది. మైకోరైజా (%వీఎశీతీతీష్ట్రఱఓఝ%) వంటి బయోఫర్టిలైజర్లు పంట తేమ, పోషకాల శోషణ సామర్థ్యాన్ని పెంచుతాయి. స్మార్ట్, సురక్షిత వ్యవసాయం ధానుకా యొక్క ఆధునిక పంట సంరక్షణ ఉత్పత్తులు పర్యావరణ అనుకూల ఫంగిసైడ్లు, సిస్టమిక్ ఇన్సెక్టిసైడ్లు, బయోస్టి మ్యులెంట్లు రైతులకు పంటలను సమర్థవంతంగా రక్షించడంలో సహాయపడతాయి.

# నవీన్ నగర్ రోడ్ సమస్యపై కాలనీవాసుల ఆవేదనకు స్పందించిన పి. విజయ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్బీ  ఖైరతాబాద్ నియోజకవర్గంలోని నవీన్ నగర్ కాలనీలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యపై టీపీసీసీ కార్యదర్శి పి. విజయ రెడ్డి ప్రత్యక్షంగా స్పందించారు. నిమ్స్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా, కాలనీ గుండా వెళ్లే పాత రోడ్డును తొలగించి ఆ ప్రదేశంలో పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు నివాసితులు తెలిపారు. ఆ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా ఒక పక్క నుంచి కొత్త దారి ఏర్పాటు చేయడం జరిగినప్పటికీ, తాజాగా ఆ కొత్త రహదారినీ మూసివేయనున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు.కాలనీవాసుల విజ్ఞప్తిఈ పరిణామం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన నవీన్ నగర్ నివాసితులు, "ఇప్పుడీ రోడ్డు కూడా మూసేస్తే మా కాలనీలోకి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. పిల్లలు స్కూల్‌కి వెళ్లడం, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లడం చాలా కష్టమవుతుంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు ఈ సమస్యను పరిష్కరించాలంటూ పి. విజయ రెడ్డి గారిని కలిశారు. వెంటనే స్పందించిన విజయ రెడ్డిప్రజల విజ్ఞప్తిని ఆలకించిన విజయ రెడ్డి గారు వెంటనే స్పందించి, మీ సమస్యను అర్థం చేసుకున్నాను. అధికారులతో వెంటనే మాట్లాడి రోడ్డును అలాగే ఉంచి, ఇతర నిర్మాణాలు చేయించేలా చూస్తాను, అని భరోసా ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సౌకర్యాల కంటే ప్రాజెక్టులు ప్రాధాన్యం పొందకూడదని, కాలనీ వాసుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో నవీన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు విజయ రెడ్డి కి తమ అభ్యర్థనను వివరించి, సమస్యను పరిష్కరించేందుకు ముందడుగు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజిలెన్స్ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ నిర్ణయం ప్రకారం ఈ ఏడాది అక్టోబరు,27వ తేదినుంచి నవంబర్,2వ తేదివరకు విజిలెన్స్ ఆవర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారంగా జరుపుకోవడం జరుగుతుందని,ఈ వారోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి డి.వి. శ్రీనివాసరావులతోకల్సి అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,జి. ముకుందరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని మాట్లాడుతూ పరిపాలనలో,వ్యక్తిగత జీవితంలో నైతికత,నిజాయితీ అతి ముఖ్యమైన విలువలన్నారు.  న్యాయబద్ధమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని,నిఘా మనందరి బాధ్యతఅని ఆయన చెప్పారు. రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాస్ ప్రసంగిస్తూ  అవకతవకలను అరికట్టేదిశగా నిఘా,అమలు శాఖ పనిచేస్తుందని,ప్రజా సంక్షేమ మార్గంలో ఏలాంటి అవకతవకలు ఏదురైనా టోల్ ఫ్రీ నెం.14432 ద్వారా నివేదించాలన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అవేర్‌నెస్ పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవినీతి రహిత పాలన.. నవీన్ యాదవ్‌పై ప్రజలకు ఉన్న నమ్మకమే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుంది – బీర్ల ఐలయ్య, వేముల వీరేషం, బాలు నాయక్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అవినీతి రహిత పాలనకు తోడు గత 20 యేండ్లకు పైగా రాజకీయాల్లో ఉంటు జూబీహిల్స్ నియోజకవర్గమనే కాకుండా కష్టాలతో వచ్చిన ప్రజల సమస్యలను తీర్చడానికి తన వంతు సహాయసాకారాలు అందించిన నవీన్ యాదవ్‌పై ప్రజలకు ఉన్న నమ్మకం కారణంగా ఎక్కడికి వెళ్ళినా స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలకు బ్రహ్మరథం పడుతున్నారని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు.  ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనసభ్యులు వేముల వీరేషం, బాలు నాయక్ రహ్మత్‌నగర్ డివిజన్‌లోని పలు బస్తీలలో మంగళవారం ఉదయం పాదయాత్ర చేశారు. ఈ మేరకు వారు ఇంటింటి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది.  గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసి వారు పెద్దమొత్తంలో నిధులు కూడబెట్టుకున్నారు. దేశ ప్రజల కోసం ప్రధాన మంత్రి పదవి ముఖ్యంగా తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబం న్యాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది. ఎల్లవెళల తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనమంతా అండగా ఉంటు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో మీ ప్రియమైన నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీ.నవీన్ యాదవ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మెన్ మాల్‌రెడ్డి రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆశయ్యనగర్, బీజేఆర్‌నగర్‌లో నవీన్ యాదవ్ ప్రచారం రహ్మత్‌నగర్ డివిజన్ ఆశయ్యనగర్, బీజేఆర్‌నగర్‌లో  సీఎన్.రెడ్డి, భవాని శంకర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీ.నవీన్ యాదవ్ పాదయాత్ర చేశారు. స్థానిక ప్రజలు నవీన్ యాదవ్‌ను ఆప్యాయంగా పలకరిస్తు నీకు టికెట్ వచ్చినప్పుడే నిర్ణయించుకున్నాము. ఎవ్వరు వచ్చినా ఈ ఎన్నికల్లో గెలపు కాంగ్రెస్ పార్టీదే అంటు ఆశీర్వదించి ధైర్యంగా ఉండమని నవీన్ యాదవ్‌కు భరోసా ఇచ్చారు.

# వనస్థలిపురంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు

## వనస్థలి వీధుల్లో పోలీసుల సైకిల్ ర్యాలీ పాల్లోన్న ఎసిపి కాశిరెడ్డి, సిఐ మహేష్‌గౌడ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం అమర వీరులను స్మరించుకుంటు వనస్థలిపురంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు, వనస్థలి పౌరులు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ నుండి గురుద్వార్ రోడ్డు, రైతుబజార్, గణేష్ టెంపుల్ మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, సిఐ మహేష్‌గౌడ్, మీర్‌పేట్ సిఐ శంకర్, హయత్‌నగర్ సిఐ నాగరాజు, వనస్థలిపురం ఎస్ఐలు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌కు మా మద్దతు

## బీసీ సంక్షేమ సమితి, ముదిరాజ్ పోరాట సమితి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తున్న ఈ సమయంలో, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సమితి, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి లు  సంయుక్తంగా విలేకరుల సమావేశం లో పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాట్లాడిన బీసీ సంక్షేమ సమితి నాయకుడు మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, "బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు ఆశీర్వదించాలి. ఈ ఎన్నికలలో బీసీల శక్తిని చాటిచెప్పే సమయం వచ్చింది. బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా బీసీ వర్గాల గళాన్ని బలంగా వినిపిద్దాం" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ లోగోను ఆవిష్కరించారు. ప్రతి ఎన్నికల్లో బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు బరిలో ఉన్నప్పుడు వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు నాయకులు తెలిపారు.మహేష్ ముదిరాజ్‌తో పాటు అనేక బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నవీన్ యాదవ్ విజయానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు."బీసీల ఐక్యతే మన బలం %-% బీసీ బిడ్డ నవీన్ యాదవ్ విజయం మన గౌరవం," అని నేతలు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు

### శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :      ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ స్థానికంగా తమ ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. శంభీపూర్ క్రిష్ణ సానుకూలంగా స్పందిం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను  మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మన్సూరాబాద్ పెద్ద చెరువు కొలనులో ఛట్ పూజా ఉత్సవం




హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణ కొలనులో ఛట్ పూజా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమాన్ని దర్శించి, మానవ కళ్యాణ్ సేవా సంఘ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవ కళ్యాణ్ సేవా సంఘ్ సభ్యులు మనోహర్ సింగ్, ఓపి సింగ్, రాజ్ కుమార్ పాండే, రాజీవ్ వర్మ, నందకిషోర్ మిశ్రా, విజయ్ గౌడ్, రమన్ భాయ్, రమన్ శర్మ, కమల్ శర్మ, బూరెల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ కార్మికుల సంక్షేమం మా బాధ్యత : సీఎం రేవంత్ రెడ్డి

## సినీ కార్మికుల తరపున ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని .సత్కరించారు







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యూసుఫ్ గూడా పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగిన సినీ కార్మికుల అభినందన సభలో పాల్గొన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన 24 క్రాఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, సినీ కార్మికుల సంక్షేమమే తన ప్రభుత్వ ప్రాధాన్యం అని హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి విద్యసీఎం రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, "కృష్ణా నగర్‌లో ఒక మంచి స్థలాన్ని గుర్తించండి. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మించి, సినీ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే బాధ్యత నేను తీసుకుంటాను,"అని తెలిపారు. ఉచిత వైద్య సదుపాయాలు %-% ఆరోగ్యశ్రీ ద్వారాఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సినీ కార్మికులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు."మీ ఆరోగ్య సమస్యలకు భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి కార్మికుడికి ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉంటుంది,"అని సీఎం హామీ ఇచ్చారు. సంక్షేమ నిధికి రూ.10 కోట్లు సినీ కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ,"రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధికి రూ.10 కోట్లు మంజూరు చేస్తుంది అని ప్రకటించారు.భవిష్యత్‌లో సినిమా టికెట్ల ధరలు పెంచాలనుకుంటే,"అందులో 20 శాతం కార్మికుల సంక్షేమ నిధికి ఇవ్వాలని, అప్పుడు మాత్రమే ప్రభుత్వం అనుమతిస్తుందని"సీఎం స్పష్టం చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులుగతంలో నిలిపివేసిన నంది అవార్డుల స్థానంలో ఇప్పుడు ప్రజా యోధుడు గద్దర్ పేరుతో 'గద్దర్ అవార్డులు' అందిస్తున్నాం. ఇది ప్రజల శ్రమ, కళాకారుల కృషికి గుర్తింపుగా ఉంటుంది,"అని సీఎం తెలిపారు. తెలుగు సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లడంలో సినీ కార్మికుల కష్టం అపారం అని ప్రశంసించారు. 'తెలంగాణ రైజింగ్ 2047'లో ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేక చాప్టర్ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలని, 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళికలో ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేక చాప్టర్‌ను ఏర్పాటు చేస్తున్నాం,"అని వెల్లడించారు. వర్షంలోనూ కొనసాగిన సభ వర్షం మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి సినీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభలో మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, వివేక్, పొన్నం ప్ర?కర్, ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు, సినీ ప్రముఖులు, 24 క్రాఫ్ట్ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సినీ కార్మికుల తరపున ప. అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించారు.సీఎం రేవంత్ రెడ్డి సందేశం "రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసే మీలాంటి శ్రామికుల కష్టం నాకు తెలుసు. మీ శ్రమకు గౌరవం దక్కేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది," అని సీఎం ముగించారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పండి

## ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నవంబర్ పదకొండవ తారీఖున జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరపున వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని ఏజీ కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. లక్ష్మీనగర్ రోడ్ నెంబర్ 3 నుండి ప్రారంభమైన పాదయాత్రకు అడుగడుగున ప్రజలు, కమలం అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్సీ మల్క కొమరయ్యకు మహిళలు కుంకుమ బొట్టుపెట్టి ఆశీర్వదించి, ప్రచార కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఈ పాద యాత్రలో ఎమ్మెల్సీ కొమరయ్య ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను ఎండగట్టారు. అదేవిధంగా రాష్ట్రంలో రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఇక కమలం గుర్తును చూపిస్తూ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్.రామచంద్రారెడ్డి, ఎం.జయశ్రీ, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మాజీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### డ్వాక్రా మహిళల కొరకు నిర్మించిన భవనం డ్వాక్రా మహిళలకే కేటాయించాలి : మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) డ్వాక్రా మహిళల సమస్యలను దృష్టిలో పెట్టుకొని గతంలో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో 8వ వార్డు లో డ్వాక్రా భవనాన్ని నిర్మాణం చేపడితే నేడు ఆ భవనాన్ని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారులు తమదని అనడం సరైనది కాదు అని మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో స్థానిక కౌన్సిలర్ పత్తి ప్రవీణ్, తాను కలిసి కౌన్సిల్ సమావేశంలో డ్వాక్రా మహిళలకు ప్రత్యేక భవనం ఉండాలని పోరాడి నిధులను మంజూరు చేయించి భవనం నిర్మిస్తే నేడు జలమండలి అధికారులు తమది అని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని మండిపడ్డారు. జలమండలి అధికారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మార్కెట్ యార్డులో 2000 గజాల స్థలాన్ని కేటాయించారు. దానితోపాటు మణికొండలో ఉన్న కార్యాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ భవనాన్ని నెల నెల డ్వాక్రా మహిళలలు నిర్వహించుకునే సమావేశాలకు, ఆసరా పింఛన్ల పంపిణీకి, పోస్ట్ ఆఫీస్ కొరకు కేటాయించాలని కోరారు. పింఛన్ పంపిణీకి భవనం లేక వికలాంగులు వృద్ధులు వితంతువులు రోడ్లపై నిల్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నార్సింగిలో సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి భవనాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే. ప్రజల అవసరాల కొరకు అధికారులతో పోరాడి ఒక్క భవనాన్ని నిర్మించుకుంటే దాన్ని కూడా జలమండలి అధికారులు తమదని చెప్పుకోవడం సరైనది కాదని హితవు పలికారు.

### ఎదిర గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు గుండెపోటుతో మృతి

**- అంత్యక్రియలకు 10 వేలు నగదు అందజేసిన ఎంపిడిఓ. ప్రవీణ్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:27): మండల పరిధిలోని ఏదిర గ్రామపంచాయతీ లో. పనిచేసే పారిశుద్ధ్య కార్మికు డు దనపోళ్ల బాలకిస్టయ్య సోమవారం నాడు ఉదయం గుండెపోటుతో మరణించాడు అని స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి హన్మంతు రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు లు కలసి ఏదిర గ్రామానికి వెళ్లి మృతుని బార్య మంగమ్మకు అంతిమక్రియలకు ప్రభుత్వం తరపున పదివేల రూపాయలు అందించామని ఆయన తెలిపారు. మృతునికి రావలసిన బకాయలు కూడా చెళ్ళించినట్టు ఎం పి డి ఓ తెలిపారు. మృతుని భార్యకు వితంతు పెంచను కూడా త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ట్టు ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

### సమాజంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజంపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని, సమాజం ఎన్నో సవాళ్లను పరిచయం చేస్తుందని, వాటిని అధిగమించే దిశగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి. పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య పాఠశాల విద్యార్థుకు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సిఐ మాట్లాడుతూ... పాఠశాల విద్య నుంచే చట్టంపై అవగాహన పెంచుకోవాలని, చదువుతోపాటు సమాజ సేవలో పాలుపంచు కోవడం వల్ల ధైర్య, సాహసాలు మెరుగుపడతాయని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే సామర్థ్యం సమాజ అవగాహన కలిగి ఉండడం వల్ల లభిస్తుందని తెలిపారు. సమాజంలో పోలీసుల సేవలు నిర్విరామంగా ఉంటాయని, పోలీసుల విధి నిర్వహణ వల్ల ప్రజల ధన, మాన ప్రాణాలు రక్షించబడడమే కాక, చెడును, చెడు మార్గాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రజల రక్షణ కోసం విధినిర్వహణలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని పోలీసుల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మధు, ప్రియాంక, చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సామర్థ్యం లేకనే స్థానిక ఎన్నికలు జరపడం లేదు - కొండాపురం జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28 ): కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే సామర్థ్యం లేకనే ఎన్నికలకు బ్రేక్ పడిందని, ప్రభుత్వాన్ని నిర్మించుకొని రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల నిర్వహిం చకపోవడంలో ఆంతర్యం ఏంటని నంది వనపర్తి టిఆర్ఎస్ నాయకుడు కొండపురం జంగయ్య కాంగ్రెస్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జంగయ్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... గత పరిపాలనలో ఎన్నడూ గ్రామాల్లో పరిపాలన ఆగలేదని, పాలించేవారు లేక, సమస్యలు ఎన్నో గ్రామీణ ప్రాంతాల్లో నెలకొంటున్నాయని, ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. అయినా కనీస బాధ్యతగా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలపై ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోవడం వారికి సామర్థ్యం లేకపోవడమే అవుతుందని అన్నారు. ఎన్నికలు నిర్వహించ పోవడానికి ఎన్నో జిమ్మిక్కులు చేస్తుందని, ఎన్నికల నిర్వహణ కాలయాపనలో ఆంతర్యాలు దాగి ఉన్నాయని ఆరోపించారు. ఇకనైనా ఆంతర్యాలను కట్టిపెట్టి, ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీకి అంతం తప్పదని వెల్లడించారు.